VISALAANDHRA Phone 6376. ** Regd No. H. 203

ఉదయం

విశాలాంధ్ర

702413

సంపుటి 16, సంచిక 201] విజయవాడ 13—10—1966 గురువారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మాలెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పౌడర్స్ మాచాపురం. కర్నూలు జిల్లా.

విద్యార్థులపై క్రూరదమనకాండకు కమ్యూనిస్టుపార్టీ తీవ్ర నిరసన

పోలీసు దౌర్జన్యాలపై న్యాయ విచారణ జరిపించాలని పార్టీ కార్యదర్శివర్గం డిమాండ్

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌ప్రభుత్వాలే అలజడికి కారణమని వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 11

ఉత్తర ప్రదేశ్ మధ్య ప్రదేశ్ రాష్ట్రాలలో "విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్యాన్ని" అణచివేసే పేరుతో వారిపై సాగుతున్న పోలీస్ దమనకాండను కమ్యూనిస్టుపార్టీ నేడు తీవ్రంగా ఖండించింది. విద్యార్థులలో వ్యాపించిన అలజడికి దీర్ఘకాలంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పర్యవసానమేనని తెలియజేసింది.

పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం ఈవిషయమై నేడు విడుదల చేసిన ప్రకటనలో, విద్యార్థుల ఆందోళన సందర్భంలో అరెస్టయిన విద్యార్థులను, ప్రతిపక్ష నాయకులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ, విద్యాసంస్థల ఆవరణలోనికి పోలీసు దళాలను ఉపసంహరించాలనీ డిమాండ్ చేసింది.

కేంద్రప్రభుత్వం ముఖ్యంగా ప్రధానమంత్రి దృష్టి కలిగించుకొని పోలీస్ నిర్బంధ చర్యలను వెంటనే అపుచేయించాలనీ, పోలీసులు దౌర్జన్యకాండపై న్యాయవిచారణ జరిపించాలని కార్యదర్శివర్గం కోరింది.

ప్రకటనలో ఇలా వుంది:

జాతీయ స్థాయిలో సమాలోచనలు

విద్యార్థుల ఇబ్బందులను తొలగించి వారెదుర్కొంటున్న తక్షణ, దీర్ఘకాలిక సమస్యలకు శాంతియుతమైన పరిష్కారాలూర్చగలిగేందుకై జాతీయ స్థాయిలో సంప్రతింపులు ప్రారంభంకావాలంటే పై చర్యలు తీసుకోవడం అవసరం. ఈ సంప్రతింపులలో విద్యాసంస్థలు, విద్యార్థులు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొనవలసివుంటుంది.

ప్రతిపక్ష పార్టీలపై ప్రభుత్వం యెన్ని అభాండాలు వేసినా, ఆ పార్టీల నాయకులను ఎందరిని అరెస్టు చేసినా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు వ్యవహరించిన తీరే ఈ రాష్ట్రాలలో విద్యార్థుల అలజడికి కారణమనే విషయాన్ని అది కప్పిపుచ్చలేదు."

ఈ సమస్యలో ప్రధానమంత్రి అన్ని ప్రతిపక్ష పార్టీలతోనూ సంప్రతించి వారి సహకారం తీసుకోవాలని కోరుతూ కార్యదర్శివర్గం ఇలా చెప్పింది:

విద్యార్థులలో వ్యాపించిన ప్రస్తుత అలజడి దీర్ఘకాలంగా పున్నారెదుర్కొంటున్న ఇబ్బందుల పర్యవసానమే. వీటన్నిటిలోకి ప్రధాన మయినదేమంటే, స్వాతంత్ర్యంవచ్చి 19 సంవత్సరాలయినప్పటికీ, దేశమంతటా కాస్త్రీయమైనదీ, ప్రమాణీకరింపబడినదీ విద్యావ్యవస్థను, అంటే ఆధునిక వర్తమాన భారతదేశానికి అనుగుణమైన విద్యావ్యవస్థను ప్రభుత్వం రూపొందించలేకపోయింది.

దీనినుండినే బోధనాభాష, పరీక్షపద్ధతి, అధ్యాపకుల కొరత మొదలగు సమస్యలపట సంబంధించిన అనేక ఇబ్బందులు ఉత్పన్నమౌతున్నాయి.

నిరుద్యోగ పెనుభూతం

అనేకమంది విద్యార్థులు పరీక్షలు పూర్తి చేసుకొన్న తరువాత వారికి ఎదురయ్యే నిరుద్యోగ సమస్యే మన విద్యార్థి వ్యవస్థ దేశావసరాలకు అనుగుణంగా లేదనే విషయాన్ని ప్రతిబింబిస్తుంది.

విద్యావ్యయము, జీవన వ్యయమూ విపరీతంగా పెరిగిపోవడమూ, విద్యారంగంలో స్వేచ్ఛకు సంబంధించిన కోర్కెలు - యూనియన్లు ఏర్పరచుకొనే హక్కులకు సంబంధించిన కోర్కెలు - క్రీడలకు సాంస్కృతిక కార్యకలాపాలకు తగిన సౌకర్యాలు లేకపోవడం మొదలగు అనేక కారణాలు కూడా విద్యార్థుల అలజడికి కారణభూతమై కార్యదర్శివర్గం పేర్కొన్నది.

ఇప్పటికే ఆలస్యమయిన విద్యాసంస్కరణలను ప్రవేశపెట్టి విద్యార్థుల కోర్కెలను నెరవేర్చడంపోయి, లాఠీచార్జిలతోనూ, బాష్పవాయువులతోనూ, తుపాకీగుళ్ళతోనూ, విద్యార్థుల అలజడిని అణచివేయడానికి పూనుకొన్నప్రభుత్వ ఆజ్ఞానమూ, క్రౌర్యమూ కూడ పరిస్థితులు విషమించడానికి కారణమని కార్యదర్శివర్గం పేర్కొన్నది.

విద్యార్థి సంఘాలు, యువజన సంస్థలు తమ శక్తులను ఐక్యంచేయడం ద్వారాను, తమ కోర్కెల ప్రణాళికను రూపొందించుకొని వాటిని సాధించడానికి తగుపద్ధతులు తీసుకోవడం ద్వారాను తమ ఉద్యమానికి ఒక సంఘటిత రూపం ఇవ్వవలసిందిగా కార్యదర్శివర్గం వారికి విజ్ఞప్తి చేసింది.

మహారాష్ట్రికో ధాన్యం సేకరణ ధరల హెచ్చింపు

సుబ్రహ్మణ్యం వెల్లడి

బొంబాయి, అక్టోబరు 12

వర్తమాన సంవత్సరంలో మహారాష్ట్రకో ఆహార ధాన్యాల ధరలు గుత్త ధాన్య సేకరణ పద్ధతిక్రింద పెంచబడ్డాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.నాయక్‌తోను, ఆహార మంత్రి శ్రీ పి. కె. సావంతోను కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు జరిపిన తర్వాత, పత్రికలవారికి పై విషయం తెలియజేశారు.

మహారాష్ట్రలో ఆహార ధాన్యాల సేకరణను ప్రభుత్వం చేపట్టడంవల్ల, మహారాష్ట్రకు, యితర రాష్ట్రాలకు మధ్య ఆహార ధాన్యాల ధరలలో వ్యత్యాసం పుండబట్టాను.

మహారాష్ట్రలోఉత్పత్తిదారుకు ప్రభుత్వం ఏ ధరయిస్తే అదేధర ముట్టుతుంది; కాని యితర రాష్ట్రాల్లో పాక్షిక ధాన్యసేకరణ మాత్రమే వుండడంవల్ల, మిగిలిన ఉత్పత్తికి ఉత్పత్తిదారుకు ఎక్కువ ధర లభిస్తుందని కేంద్ర మంత్రి చెప్పారు.

ఇతర రాష్ట్రాలలో కంటె ధాన్య సేకరణ ధరలు అధికంగావుండాలని మహారాష్ట్ర ప్రభుత్వం కోరిందనీ, అందుకు కేంద్ర సమ్మతించిందనీ అన్నారు.

కాశ్మీరు ఆరోగ్య మంత్రి దత్తా రాజీనామా?

శ్రీనగర్, అక్టోబరు 11

జమ్మూ-కాశ్మీరులో పునరావాస, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ త్రిలోచన్‌దత్త ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్‌కు రాజీనామా పత్రం సమర్పించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

కాని శ్రీ దత్తా తాను రాజీనామా యిచ్చానని గాని, లేదనిగాని చెప్పలేదు.

తాను పార్టీ కోసం కృషి చేయ్యడానికి వీలుగా, మంత్రిత్వబాధ్యతల నుండి వీలువలె చెయ్యవలసిందిగా కోరినట్లు తెలుస్తోంది. దత్తాజమ్మూ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు.



కాంగ్రెసు అభ్యర్థిత్వాలకై ప్రతిపక్షాలకు సలుగురుదొడ్డున రెండువర్గాలవారు నామినేషన్లు దాఖలుచేశారు — వార్త

మరో రెండునెలల్లో సైగాన్‌లోని అమెరికాసైన్యం 4 లక్షలకు పెంపు

కొత్తగా 80 వేల మందిని దించబోతున్నట్టు వార్త; సైగాన్ - అమెరికా సైనిక చౌకీలపై భారీఎత్తున గెరిల్లాదాడి

సైగాన్, అక్టోబరు 12

వచ్చే సంవత్సరారంభంలోనే మరో 80 వేల మంది అమెరికా సైనికులు దక్షిణవియత్నాంలో దిగబోతున్నారనీ, దీనితో సైగాన్‌లోని అమెరికన్ సైనిక బలగాలసంఖ్య 3 లక్షల 20 వేల నుండి 4 లక్షలకు పెరగ గలదని భావించ బడుతున్నది.

ఉత్తరవియత్నాంపై దాడికివెళ్ళిన అమెరికా విమానాలలో ఒకదానిని నిన్న హానోయ్ కూల్చివేసి పైలట్‌ను బందీలుగా పట్టుకున్నది.

ప్రస్తుతం సైగాన్‌లో పర్యటిస్తున్న అమెరికా రక్షణమంత్రి మాక్నమారా నిన్న రెండవ నాడు సైనిక యుద్ధ పరిస్థితిని గురించి వివరించారు. సైగాన్ చేరుకు సందర్శించి తాము సైగాన్‌కు అందచేస్తున్న సరఫరాలనుచూశారు

అమెరికా విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాంపై బాంబు దాడులు జరపడానికి వెళ్ళిన ఒక అమెరికా యుద్ధ విమానాన్ని నాంహోవద్ద హానోయ్ సైనికులు కూల్చి వేశారనీ, అనేకమంది పైలట్లను బందీ చేశారనీ హానోయ్ రేడియో నిన్న హాంగ్‌కాంగ్‌కు ప్రసారం చేసిన వార్తలలో ప్రకటించింది

సైగాన్ సైనిక స్థావరాలపై గెరిల్లా దాడుల ఉధృతి

మెకాంగ్‌డెల్టాలోని అనేక సైగాన్, అమెరికా సైనిక చౌకీలపై నిన్న తెల్లవారుఝామున వియత్కాంగ్ గెరిల్లాలు దాడులుచేసి విపరీత నష్టం కలిగించారు.

గెరిల్లాలు 7 స్థావరాలపై దాడులు చేశారని అయినప్పటికీ తమ చౌకీలలోనున్న సైనికులు స్వల్పగాయాలతో బయటపడ్డారని దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి చెప్పారు.

సైగాన్‌కు ఈశాన్యంగా 20 మైళ్ళ దూరంలో నిహిమిన్ వద్దగల సైగాన్ మీద స్థావరానికి వియత్కాంగ్ గెరిల్లాలు విపరీత నష్టం కలిగించారు. ఈ స్థావరంలో ఒక ప్లాటూన్ సైగాన్ సైనికులు ఉన్నారు. ఈ ప్రాంతం చుట్టూవున్న విమాన బలగాల సాయంతో గెరిల్లా దాడిని త్రిప్పికొట్టడం జరిగిందని సైగాన్ అధికారులు ప్రకటించారు.

సైగాన్‌కు 15 మైళ్ళనుండి 51 మైళ్ళవరకు దూరంలోగల ఏరో నాలుగు సైగాన్ సైనిక చౌకీలపై ఫైరింగ్ గెరిల్లాలు నిన్న తెల్లవారుఝామున మోర్టార్లతోనూ, చేతిబాంబులతోనూ దాడులు జరిపారు.

ఉత్తర వియత్నాం సరిహద్దుల్లోనూ దక్షిణ వియత్నాం మధ్య కోస్తా రాష్ట్రాల్లోనూ అమి

(మిగతా 6 వ పేజీలో)

హైరోలో ఇస్లామిక్ నాయకుల మహాసభ

హైరో, అక్టోబరు 11

ఇజ్రాయిల్‌ను గుర్తించిన ముస్లిం దేశాలు తమ పరిగణనను ఉపసంహరించాలని ఇస్లామిక్ నాయకుల మహాసభ నేడిక్కడ తీర్మానించింది.

ఈ మహాసభకు 23 ముస్లిం దేశాల నుంచి ఇస్లామిక్ నాయకులు హాజరవుతున్నారు.

రాష్ట్ర 4 వ ప్రణాళికలో రు. 140 కోట్లు కోత

రు. 635 కోట్లు పెట్టుబడితో ముసాయిదా

హైదరాబాద్, అక్టోబరు 12

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళిక వ్యయంలో రు 140 కోట్ల మేరకు కోతపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది మొదట చతుర్థ ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో రు775 కోట్లవరకు ఖర్చుపెట్టాలని తాత్కాలికంగా నిర్ణయించారు ఇప్పుడా మొత్తాన్ని రు 635 కోట్లకు తగ్గించడం జరిగింది.

కేంద్రంనుండి తగినంత సహాయం అందే పరిస్థితి లేనందున ఈ నిర్ణయం చేయవలసి వచ్చిందని రాష్ట్ర ప్రణాళికా సలహాసంఘం సమావేశం అనంతరం ప్రభుత్వ, పత్రికా ప్రతినిధులవారితో నిన్న అన్నారు

రాష్ట్ర ప్రణాళిక వ్యయంలో 50 శాతం వరకే కేంద్రం సహాయంగా యివ్వగలదని సూచించిందని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సలహా సంఘ సమావేశం నిన్న 8½ గంటలపాటు జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు.

సాగర్ నిర్మాణంలో చిక్కులు

కేంద్రంనుండి తగినంత సాయం రానందున నాగార్జునసాగర్ నిర్మాణంలో ఎదురౌతున్న చిక్కుల్ని గురించి సమావేశంలో ప్రస్తావన వచ్చింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుండి యితోధిక సాయం పొందే విషయమై తిరిగి తాను ప్రధాని ఇందిరాగాంధీతో మాట్లాడతానని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నిర్మాణంలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రాజెక్టు వ్యయం అధికమవుతున్నదని కొందరు సభ్యులు అన్నారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందుల్ని గురించి కేంద్రానికి సాకల్యంగా వివరించానని, మళ్ళీ ప్రధానిని కలుసుకొని ఈ విషయమై మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు.

సలహా సంఘ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పుంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ ఒకసారి నాల్గవ ప్రణాళికను పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

నవంబరు, 7, 8, 9 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు నాల్గవ ప్రణాళిక పథకాలను గురించి ప్రణాళికా సంఘంతో చర్చలు జరుపుతారు.

వ్యవసాయానికి, వ్యవసాయంతో సంబంధాలున్న ఇతర అంశాలకు నాల్గవ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందని బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నాల్గవ ప్రణాళికాంతానికి వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యం 110 లక్షల టన్నులు పైగా వుంటుందని. ఇప్పుడు మన రాష్ట్ర ఉత్పత్తి శక్తి 82 లక్షల టన్నులని తెలిపారు.

కేంద్రం ఇతోధికంగా సాయంచేసి నాగార్జున సాగర్‌ను త్వరగా పూర్తిచేస్తే తమ లక్ష్యాన్ని సాధించడం కష్టంకాదని చెప్పారు.

విద్యుత్ ఉత్పత్తికి ఖర్చుపెట్టదలచిన మొత్తాన్ని రు. 200 కోట్లకు తగ్గించడం జరిగిందన్నారు. అదనంగా నాల్గవ ప్రణాళికాలంలో 642 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. అంటే నాల్గవ ప్రణాళికాంతానికి మనరాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిశక్తి 832 మెగావాట్లు వుంటుందని తెలిపారు.

నాల్గవ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించే పరిశ్రమల్ని కొన్నింటిని మనరాష్ట్రంలో నిర్మించేట్లు చూడాలని సలహా సంఘ సభ్యులు ముఖ్యమంత్రిని కోరారు.

నేవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో కొనసాగుతున్న అస్థిర పరిస్థితిపట్ల సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

సింగరేణి కార్మికుల నిరశనదీక్ష

బోనస్ మొదలగు సమస్యలపై

(విశాలాంధ్ర విలేకరి)

కొత్తగూడెం, అక్టోబరు 12

1965-66 సంవత్సరానికిలాభాల బోనస్ సంపాదించేందుకు అవార్డు ప్రకారం ఈ నెల 1 వ తేదీ నుండి రావలసిన కరువుభత్యం పెంపుదలను తక్షణమే అమలు జరపడం మొదలగు కోర్కెల సాధనకై ప్రత్యక్ష కార్యాచరణ ప్రారంభించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిర్ణయించింది.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర సమితి సమావేశం ఈ నెల 10 వ తేదీన యూనియన్ అధ్యక్షులు రాజబహదూర్‌గౌడ్ అధ్యక్షతన కొత్తగూడెం యూనియన్ ఆఫీసులో జరిగింది.

యెల్లెందు, కొత్తగూడెం, రామగుండం బెల్లంపల్లిలో గల బొగ్గు గనులన్నింటి ఎదుట ఈ నెల 25 వ తేదీ నుండి 26 వ తేదీ వరకూ రెండు రోజుల పాటు ఎకాహారదీక్ష కొనసాగించాలని ఈ సమావేశం నిర్ణయించింది ఈ కార్యాచరణ పైతం మేనేజిమెంటును కదలించ లేకపోతే ఆ సమ్మెట ఒక రోజు సమ్మె నడపాలని నిర్ణయించింది.

బెంగాల్, బీహార్ బొగ్గుగనుల ప్రాంతాల నుండి ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీసులను తక్షణమే ఉపసంహరించాలని, కేంద్ర సమితి ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

నిజాంద్రాబాద్‌లో జరిగిన సమరసమితి సమావేశం ప్రకటించిన దశసూత్ర కోర్కెలం పత్రాన్ని ప్రచారం చెయ్యాలని, సమరసమితి ఆధ్వర్యాన జరిగే సమస్యల ఐక్యకార్యాచరణలో తమ యూనియన్ భాగస్వామి కావాలని ఈ సమావేశం నిర్ణయించింది.

గుజరాత్‌లో 30 లక్షల డబ్బాల వేరుశనగనూనె దొంగనిల్వలు

ప్రభుత్వం వెంటనే స్వాధీనపరచుకోవాలని రాజకోట జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ప్రకటన

రాజ్‌కోట, అక్టోబరు 11

గుజరాత్‌లోని మేటిశెనగనూనె దోపిడీ వ్యాపారులు సుమారు 30 లక్షల డబ్బాల నూనెను దాచివేసి, ధరను పెంచమని ప్రభుత్వంపై వత్తిడి చేశారని రాజ్‌కోట జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చాత్వానీ నేడొక ప్రకటనలో తెలిపారు. వారి వత్తిడికి ప్రభుత్వంలోంగి డబ్బాకు 5½ రూపాయలు చొప్పున పెంచిందని ఆయన అన్నారు.

దీనివల్ల గుత్త వ్యాపారులకు రు 5 కోట్లు లాభం వచ్చిందని ఆయన చెప్పారు.

దోపు వ్యాపారుల దగ్గర పుట్ట నూనె నిల్వల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, కొత్తపంట వచ్చినప్పటికీనుంచి, వేరుశనగ నూనె, పప్పు, కొయ, రాష్ట్రం నుంచి బయటికి ఎగుమతి కావటానికి అవకాశం యివ్వాలని ఆయన సూచించారు. దానివల్ల ఉత్పత్తిదార్లకు ప్రయోజనం కల్గుతుందని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తసమ్మెకు విద్యార్థి కాంగ్రెస్ పిలుపు

కొట్టాయం, అక్టోబరు 12

కాసర్‌గోడ్ తాలూకా సమస్యను పరిష్కరించడానికి నియమించాలని కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయానికి నిరసనగా విద్యార్థులు రాష్ట్రవ్యాపితంగా అక్టోబరు 17న సమ్మె చేయాలని, కేరళరాష్ట్రం అవతరించిన నవంబరు 1 న 'కేరళబంద్' ఉద్యమాన్ని నిర్వహించాలని కేరళ ప్రదేశ్ విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది.

ఎర్నాకులంలో విద్యార్థుల సమ్మె

ఎర్నాకులంలోని సెయింట్ ఆల్బర్ట్స్ కళాశాల విద్యార్థులు వేలుమంది కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయానికి నిరసనగా నేడు సమ్మె చేశారు. తరువాత సభ జరిగింది.

కర్నూలుజిల్లాలోని అత్యధిక సంఖ్యాకులు నివసించే కూడుతాలు వాణిజ్య అభివృద్ధి కేరళకే రావాలని కాంగ్రెస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. ఎ. అలీ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

దక్షిణ రాష్ట్రాలలో సాంద్ర వ్యవసాయ పథకాలు

మద్రాసు, అక్టోబరు 12

దక్షిణ రాష్ట్రాలయిన ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో రాబోయే కాలంలో సాంద్ర వ్యవసాయ పథకాల అమలును నీటిపారుదల సౌకర్యాలున్న ప్రాంతాలను, లేక తప్పనిసరిగా వర్షం పడ్డే ప్రాంతాలను ఎన్నుకోవాలని సాంద్ర వ్యవసాయతజ్ఞుల బృందాలు అమలు జరిపించే అధికారుల సమావేశం, సిఫార్సు చేసింది.

ఈ సమావేశంలో ఎన్నుకున్న రాయబడిఇచ్చే పంటల పథకాలను సంబంధించిన వారు మాత్రమే పాల్గొన్నారు.

ప్రభుత్వము, సహకార సంఘాలు ఈ రెండు ఇబ్బందులు రైతులను జడాలిస్తున్నాయి. ఈ పద్ధతిని రద్దుచేసి జడాలిస్తడానికి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని సమావేశం సిఫార్సు చేసింది

పిత్తరాలు మరుపులు క్రిమిసంహారక బావదాలు మొదలగు వాటిని సహకార సంఘాలు, నిల్వచేసే ఏర్పాట్లు చేయడం అవసరమని కూడా సమావేశం సూచించింది.

ఏలూరులో 2 వేలమంది చేనేత కార్మికుల ప్రదర్శన

సూలు, ధాన్యంధరలు తగ్గించాలనిడిమాండ్

ఏలూరు, అక్టోబరు 12

సూలు, రంగులు, రసాయినాల ధరలుతగ్గించాలని, ఆహార ధాన్యాల ధరలు తగ్గించాలని కోరుతూ ఏలూరుపట్టణంలో ఈరోజు 2 వేల మంది చేనేత పనివారు పెద్ద ప్రదర్శన జరిపారు. ఏలూరు పట్టణంలో చేనేతపనివారెన్నడూ యింత పెద్ద ప్రదర్శన జరపలేదు.

ప్రదర్శనను రాష్ట్ర చేనేత సంఘనాయకులు శ్రీ కడుపు రామలు ప్రభృతులు నాయకత్వం వహించారు.

చేనేత కనివారి ఆందోళనవల్ల సాధుకూతి మూవకంగా పట్టణంలోని బట్టల దుకాణాలను, మూసివేశారు.

ఉదయం 9 గంటలకు వై, యమ్ హెచ్. హాలువద్దనుండి ఊరేగింపు ప్రారంభమయ్యింది.

చేనేత వస్త్రాలకు స్పెషల్ రిబేటు యివ్వాలని, ప్రభుత్వ వ్యాపార కార్పొరేషన్ ద్వారా చేనేత వస్త్రాల నిల్వలను ప్రభుత్వం కొనాలని, చేనేత కార్మికులకు, పరపతి సౌకర్యాలు కల్పించాలని ప్రదర్శనలు నినాదాలుచేస్తూ పట్టణ ప్రధాన వీధులన్నింటా కలెక్టర్ ఆఫీసు వెళ్ళారు.

ప్రదర్శనలో తరువున 6 గురు సభ్యులు గల ప్రతినిధివర్గం కలెక్టరును కలుసుకొని చేనేతపనివారుపడుతున్న ఇబ్బందుల్ని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు.

ప్రతినిధులు చెప్పిన విషయాలను విన్న కలెక్టరు, చేనేత పనివారున్న కేంద్రాలలో రెండు మూడుచోట్ల డిపోలు పెట్టుకోవటానికి లైసెన్సులు మంజూరుచేసి, నాటికి అవసరమయిన సహాయం అందేటట్లు చూడగలనని చెప్పారు.

డిపోలు పెట్టడానికి కావలసిన ఆర్థిక స్తోమత చేనేత పనివారికి లేదని, అందుకు కొంత ప్రభుత్వం రుణంగాయిస్తే, మిగతా వ్యయాన్ని చేనేతవారు భరించి, డిపోలు ఏర్పాటుచేసుకోగలమని ప్రతినిధివర్గసభ్యులు అన్నారు.

ఆర్థిక సాయం చేయలేదని కలెక్టరు చెప్పారు.

చేనేత పని వారి యిండ్ల వద్దనుండి రద్దుచేసే విషయమై సిఫారసులు చేయగలనని, మిగతా విషయాలకు తానేమీ చేయలేనని అన్నారు.

కలెక్టరును కలుసుకున్న ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ఏ. సూరరాజు, చి. అప్పలస్వామి, .చి. కోటయ్య, కె. సోంబసవరాజు, భీమలింగం, శాంతారావులున్నారు.

కార్యాలయం వద్దకు వచ్చిన ప్రదర్శనలు తమప్రతినిధులు అందచేసిన మెమోరాండానికి జవాబును కలెక్టరు స్వయంగా తమముందుకు వచ్చి చెప్పాలని ప్రదర్శనలు కోరారు. ప్రదర్శనలవద్దకు రావటానికి కలెక్టరీ ముందుగా తిరస్కరించారు.

ఎలాగైనా కలెక్టర్‌లో తాము జరిపిన చర్చల వివరాలను ప్రదర్శనలకు కలెక్టర్‌ను కలుసుకున్న ప్రతినిధివర్గసభ్యులు వివరించారు.

అస్సాం కాల్పులపై న్యాయ విచారణ

షిల్లాంగ్, అక్టోబరు 12

గోల్‌పారాజిల్లాలో దిలాస్‌పరలో గత సెప్టెంబరు 12 న జరిగిన పోలీసు కాల్పులపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించవలసిందిగా అస్సాం ప్రభుత్వం అస్సాం నాగాహిల్స్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. కె. దిలోను నియమించింది.

విశాలాంధ్ర

రాష్ట్ర ప్రణాళికలో కోత

మాటలు కోటలు దాటినా, కాలు గడపదాటదనే సామెత కాంగ్రెసు నాయకుల వాగ్దానాలకు పూర్తిగా వర్తిస్తుంది. నాలుగో ప్రణాళికలో ఏవో అనేక పథకాలు అమలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఇటీవల పెక్కు ప్రకటనలు చేశారు. తీరా ప్రణాళికా సంఘ సలహా సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రణాళికలో కోతతప్పదని వెల్లడించారు.

775 కోట్లతో నాలుగో ప్రణాళిక అమలుజరగాలని మొదట్లో అంచనా. అప్పుడా మొత్తం 630 కోట్లకు కత్తిరించబడ్డది.

వివిధ శాఖలలో ఈ కోత ఎలా వర్తిస్తున్నదో గుర్తించినపుడు మాత్రమే ఈ నిర్ణయం తీవ్రత బోధపడగలదు.

విద్యుచ్ఛక్తి శాఖ కేటాయింపు 235 కోట్లనుండి, 200 కోట్లకు, పరిశ్రమలశాఖ కేటాయింపు 60 కోట్ల నుండి 35 కోట్లకు తగ్గించబడింది. మిగతా శాఖలలోనూ వేర్వేరు నిష్పత్తులలో కోత విధించబడ్డది.

పారిశ్రామిక రంగంలో ఆంధ్ర ఇప్పటికే ఎంతో వెనకబడి ఉంది. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద పారిశ్రామిక రంగానికి ఖర్చు పెట్టే మొత్తంలో 3 శాతం మాత్రమే ఆంధ్రలో ఖర్చు పెడుతున్నది. తలసరి విద్యుచ్ఛక్తి వాడకం, మిగతా దక్షిణాది రాష్ట్రాలన్నిటికంటే ఆంధ్రలో తక్కువ. గత మే, జూన్ నెలలలో వర్షాభావం వలన రాష్ట్రంలో ఎంతటి తీవ్రమైన విద్యుత్ కొరత ఏర్పడి, పరిశ్రమలు మూతపడి, ప్రజలు నిత్యజీవితంలో నానా ఇబ్బందులు పడ్డదీ ప్రతి ఒక్కరికీ అనుభవైక వేద్యం.

నాలుగో ప్రణాళికలోనూ పరిస్థితి ఏమాత్రం బాగుపడేది లేదని, ఇప్పుడు స్పష్టమౌతున్నది.

ప్రస్తుతం రాష్ట్రంలో 2918 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. నాలుగో ప్రణాళికాంతానికి మరో 6405 మెగావాట్ల విద్యుత్తు తయారుకాగలదని మొత్తం 9323 మెగావాట్లకు మన విద్యుదుత్పాదన పెరగగలదని ముఖ్యమంత్రి అంటున్నారు. ముఖ్యమంత్రి ఇలా అంటున్న సమయంలోనే విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు మరొక ప్రకటన చేస్తూ, నాలుగో ప్రణాళిక ఆఖరుకు 1214 మెగావాట్లవిద్యుత్తు ఉత్పత్తి కాగలదంటున్నారు.

ప్రభుత్వ బాధ్యులు చేసే ప్రకటనలకు, ముఖ్యంగా అంచనాలకు సంబంధించిన అంకెలకు ఒక దారీ తెన్నూ కనపడదు. ఎవరికి తోచిన లెక్కలను వారిస్తూ ఉంటారు. అన్నీ ఊహాగానాలే కదా పరస్పర విరుద్ధ ముంటే మాత్రమే మనే బాధ్యతారాహిత్యపై ఖరితప్ప ఇందుకు వేరే కారణం కనపడదు.

పరిశ్రమల రంగంలో కోత మరీ దారుణంగా ఉంది. 60 కోట్ల నుండి 35 కోట్లకు అంటే దాదాపు సగానికి సగం కోతపడ్డది. విశాఖ ఉక్కు కర్మాగారం అంతర్ధానమైంది. ఈ కోతతో ఇంకా ఎన్ని పరిశ్రమలు మూతపడవలసి ఉన్నవో తెలియదు.

వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఇప్పటికీ అంటున్నారు. కాని ఆచరణలో అదేమికనపడదు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పని నవంబరు 1 కి పూర్తిగా నిలిచిపోయే స్థితి ఏర్పడ్డది. కనీసం మరొక 12 కోట్లు ధనం కేటాయించబడితే ఈ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి అవుతుందని అంచనా. కాని కేంద్రం భిక్షం పెట్టినట్లు. ఒక కోటి, రెండు కోట్లు దానం చేస్తున్నది.

తుంగభద్ర ఎగువ కాల్వ రెండోదశ, వంశధార, పోచంపాడు మొదలైన ప్రాజెక్టులను లాంఛనప్రాయంగా నాలుగో ప్రణాళికలో చేర్చారు. మూడో ప్రణాళికలో ఈ ప్రాజెక్టుల పని ఎక్కడ వేస్తే గొంగళి అక్కడే అన్నట్లున్నది. పోచంపాడు, వంశధార ప్రాజెక్టులు ఇపుడు జరుగుతున్న వేగంతోనే సాగితే కొన్ని దశాబ్దాలకు కూడా పూర్తికావు. తుంగభద్ర ఎగువ కాల్వ స్థితి అలాగే ఉంది.

రాయలసీమ క్షామ నివారణకు బృహత్పథకాలంటూ ఏవేవో ప్రకటనలు చేసిన ముఖ్య మంత్రి ఈ ప్రణాళికలో అందుకు చేసిన ఏర్పాటు ఏమీ లేదు.

తుంగభద్ర ఎగువ కాల్వ రెండో దశను చేర్చాముగదా అని బహుశా సమాధాన మివ్వవచ్చు. అది ఒక్కటే చాలదు రాయలసీమ క్షామ నివారణకు శాశ్వత ప్రాతిపదిక పై సమగ్ర పథకాలను చేబడితేగాని ఆ సమస్య పరిష్కారం కాదని మంత్రులే అనేక సందర్భాలలో అంగీకరించి ఉన్నారు.

వెరసి, నాలుగో ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు కాంగ్రెసు ప్రభుత్వహయాంలో ఎలా ఉండగలవో ఈ ప్రణాళిక ద్వారా బోధపడుతున్నది.

రాష్ట్ర ప్రణాళికలోని ఈ కోత ఇంతటితో ఆగుతుందనే నమ్మకం లేదు. ఏమంటే, రాష్ట్ర ప్రణాళికలన్నీ, కేంద్ర ప్రణాళికతో ముడిపడి ఉన్నాయి. కేంద్ర ప్రణాళిక ప్రపంచ బ్యాంకు దయా ధర్మంపై ఆధారపడి ఉంది. ఈ స్వారస్యం తాడుకొన అమెరికన్ల చేతిలోఉంది.

రూకవిలువ తగ్గింపు తర్వాత ఆశించిన ఫలితాలేవీ రాలేదు గనుక, మరొక్కదఫా రూకవిలువ తగ్గించాలని అమెరికన్లు వత్తిడి చేస్తున్నట్లు తాజా వార్త. అదే జరిగితే, ఇప్పటికే నగం దివాలా తీసిన మన ఆర్థిక వ్యవస్థ పూర్తి దివాలా తీసినట్లే అవుతుంది

ఇన్ని ప్రశ్నార్థకాలు పరిష్కారమైతేగాని ఆంధ్రప్రదేశ్ నాలుగో ప్రణాళిక అసలు స్వరూపమేమిటో పూర్తిగా తేలదు.

ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పడానికి భయపడి క్రిందపడ్డా, మీద పడ్డట్లే నటించే యత్నంలో, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి తదితరకాంగ్రెసుమంత్రులు ఏవేవో ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. అంతా సవ్యంగా జరిగితే నాలుగో ప్రణాళిక ఆఖరుకు ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రస్తుతమున్న 80 లక్షల టన్నులనుండి 110 లక్షలకు పెరగగలదంటూ ఆకాశ హర్మ్యాలు కడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి వాంఛించేవారందరూ తీవ్రంగా ఆలోచించవలసిన సమయం నేడాసన్నమైంది

దశాబ్దాలుగడిచినా రాయలసీమ క్షామపరిస్థితి కొనసాగుతూనే ఉంది. తెలంగాణా ప్రజలకు ప్రాణప్రదమైన పోచంపాడు ప్రాజెక్టుకు అతీగతీ లేదు. ఏన్నో కోట్ల ఖర్చుతో నిర్మించుకొన్న నాగార్జున ప్రాజెక్టు పూర్తి ఫలితాలను పొందేయోగ్యత ప్రజలకు లభించటం లేదు. పారిశ్రామిక విద్యుచ్ఛక్తి రంగాలలో రాష్ట్ర పరిస్థితి ఎమర్జెన్సీ లేకుండా ఉంది.

రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ప్రతి ఒక్క పథకం, లాంఛనప్రాయమైన ఆమోదం పొందే దశనుండి, అమలు జరిగే దశవరకూ, యావత్ ప్రజానీకమూ తీవ్ర ఆందోళన చేస్తేగాని ఒక్క అంగుళంకూడా ముందుకుసాగదని ఆంధ్ర ప్రజలకు నిత్యానుభవం.

కనుక నాలుగో ప్రణాళికలో రాయలసీమ క్షామ నివారణ పథకాలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, పోచంపాడు ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నిధులు, మొదలైన సమస్యలపై యావత్ ప్రజానీకం ఇప్పటినుండీ తీవ్ర ఆందోళన సాగిస్తేనే తప్ప ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వేరే మార్గం లేదు

చైనాలో

'సాంస్కృతిక విప్లవం' ద్వారా ఆశిస్తున్నదేమిటి? (2)

[చైనాలో యీనాడు కొనసాగుతున్న 'సాంస్కృతిక విప్లవం' పూర్వాపరాల్ని వివరిస్తూ, 'న్యూఏజ్' అక్టోబరు 9వ తేదీ సంచికనుండి ప్రారంభించి, ధారావాహికంగా రాస్తున్న యీ వ్యాసం తొలిభాగం నిన్నటి పత్రికలో ప్రచురించాం. ఈ రోజు మిగతా భాగం —సం.]

చైనా కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానాలు, ప్రకటించిన వ్యాసాలు, యిత్యాది ఆధారంగానే యీ పని చేయాల్సి వుంటుంది. ఎలాంటి నిర్దిష్ట పరిస్థితుల్లో చైనాలో సంస్కృతి విప్లవం ఆరంభమైంది; ఈ సందర్భంలో పుట్టన్నమౌతున్న సంక్లిష్టతలను, అగమ్యంగాపుంటున్న లక్షణారకు మూలం దొక్కడం; సాంస్కృతిక విప్లవం పేరిట చెలామణీ అవుతున్న నేటి తాత్కాలిక ఉన్మత్తతకు వెనుక వుందేమిటి? చైనా నాయకులు దాని ద్వారా సాధింపగోరుతున్న ప్రయోజనాలేమిటి?; ఈ పుర్వపు లక్ష్యం యేమిటి? ఇలాంటి ప్రశ్నలు, సమస్యలు మోస్కో యిందులో యిమిడివున్నవి. వాటన్నింటినీ, పరిశీలించాల్సి వుంటుంది.

సోషల్టు విజయంసాధించిన ఒకదేశంలో సాంస్కృతిక విప్లవం జరుగుతూవుండటం, సహజంగానే పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద పాలనక్రింద కుమిలిపోతున్న పీడితప్రజానీకానికి ఎంతో ఉత్తేజ కారణమౌతుంది.

అక్టోబరు సోషలిస్టు విప్లవానంతరం, సాంస్కృతిక విప్లవ సాధన కృషికా సోవియట్ సాధించిన విజయాలు, నిరక్షరాస్యతా నిర్మూలన, గ్రామీణ ప్రజాసీకంలో విపుల విద్యావ్యాప్తి, మేధావి కార్మికవర్గం సృష్టి వైజ్ఞానిక, సాంకేతిక, కళ, సాహిత్యాది రంగాల్లో వారు పొందిన గొప్పశిక్షణ, సర్వ రంగాలలోనూ, అదేశం సాధించిన ప్రగతి యివన్నీ ప్రపంచమంతా పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాదులక్రింద కుములుతున్న ప్రజల్ని ఎంతగానో పుత్తేజపరిచాయి. వారిని సోషల్టు భావాలవైపు ఆకర్షించాయి.

చైనాలోనైతేం, విప్లవానంతరం తొలి దశలో సాధించిన విజయాలుగూడా ప్రపంచ ప్రజలను అదే విధంగా ఉత్తేజపరిచాయి.

అక్టోబరు విప్లవానంతరం, లెనిన్ మహాశయుడు సాంస్కృతిక విప్లవాన్ని ఎలా నిర్వహించారో గుర్తు చేసుకుందాం. రైతాంగ ప్రజానీకాన్ని యావత్తూ, సహకార సంస్థల్లోకి సమీకరించవలసిన అవసరాన్ని వివరిస్తూ, "ప్రజల్లో అత్యంత అధికసంఖ్యాక వర్గమైన రైతాంగ ప్రజల సంస్కృతిని పెంచడం అవసరం. అది సాంస్కృతిక విప్లవం ద్వారా తప్ప సాధ్యం కానిపని" అన్నారు.

రష్యాలో "సాంస్కృతిక విప్లవం కంటె ముందు, రాజకీయ, సామాజిక విప్లవం జరిగింది" అని పేర్కొంటూ ఆయన యిలా అన్నారు. "ఈనాడు సాంస్కృతిక విప్లవం మన ముందున్నది; ఈ విప్లవం ద్వారా మన దేశం సమగ్రమైన సోషల్టు దేశంగా ఆవిష్కరణ చెందుతుంది. అయితేయిందులో మనం చాలా చిక్కుల్ని యిబ్బందుల్ని అధిగమించాలిని వుంటుంది. సాంస్కృతిక సంబంధమైన యిబ్బందులు (మనది నిరక్షరాస్యుల దేశం), భౌతికమైన యిబ్బందులు. సంస్కారం అబ్బాలంటే, మన భౌతిక వనరులు ఒక కనీస స్థాయిలో వుండాలి. సాంస్కృతిక విప్లవానికి ఒక ప్రత్యేక భౌతిక పునాది వుండాలి) మనం దాటాల్సివుంటుంది."

లెనిన్ చెప్పిన మాటలు

సాంస్కృతిక విప్లవం అంటే,ప్రధానంగా సాంస్కృతిక రంగంలో సాధింపబడిన ఫలితాలు ప్రజలందరికీ అందుబాటులో వుండేలాంటి సాంఘిక పరిస్థితులను సృష్టించడం అని లెనిన్ నొక్కిచెప్పారు. ఈ దృష్ట్యా చూచినప్పుడు, సాంఘిక విప్లవాన్ని ఉత్పత్తిశక్తుల పురోభివృద్ధినుంచి, సాధారణ ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించే కృషినుంచివేరుచేయడానికిలేదు తిగాలేదనుకూడు. ఉత్పత్తిశక్తుల అభివృద్ధికీ, ప్రజల జీవన స్థాయి పెంచేందుకు, జరిగే కృషికి సోషల్టు విప్లవ ఫలితంగా అవకాశాలు యేర్పడుతవి.

సాంస్కృతిక వారసత్వంలో ఉత్తమమైన మేలైన అంశాలన్నింటినీ జీర్ణించుకొని, సాంస్కృతిక విప్లవం ముందుకు సాగాలి, నూతనమైన సాంస్కృతిక విలువల్ని సృష్టించాలి. ప్రజల్లో నూతనమైన సోషల్టు చైతన్యాన్ని కల్పించాలి, అందే ప్రజల్లో ఆత్మీయమైన భౌతిక వాద దృష్టిని పెంపు చేయాలి. ఇవీ సాంస్కృతిక విప్లవం చేయాల్సిన పని, విప్లవ శ్రామిక వర్గ ప్రయోజనాలకు, ఆ వర్గ దృష్టిని, సంస్కృతిని వ్యక్తం చేయవలసిన పద్ధతి యిదే' అని లెనిన్ బోధించారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ తన ఎనిమిదవ కాంగ్రెస్‌లో (ఈ మహాసభ 1956 సెప్టెంబరులో జరిగింది) సాంస్కృతిక విప్లవాన్ని యిదే సూత్రాల ప్రాతిపదికమీద నిర్వచించింది. ఆ మహాసభ యీ సమస్యపై ఆమోదించిన తీర్మానం మూడవ భాగంలో సాంస్కృతిక, విద్యారంగాల్లో సాధింపవలసిన లక్ష్యం గురించి చెప్పిన సందర్భంలో యిలా తెలియజేసింది:

"సాంస్కృతిక విప్లవాన్ని సాధించేందుకు మనం చాలా గట్టి కృషిచేయాలి. నిరక్షరాస్యతను నిర్మూలించాలి. ఒక పథకం ప్రకారం, నిలకడగా కృషిచేసి సార్వజనీన, నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి ..."ఘ స్వామిక, పెట్టుబడిదారీ సిద్ధాంతాలను విమర్శలను గురిచేయడం కొనసాగవలసిందే. అయితే, ప్రయోజనకరమైనవిజ్ఞానాన్ని అంతటినీ, అది మనపూర్వకాలపు చైనా నుండి వారసత్వంగాలభించిన చైనా సరే, విదేశాలనుండి లభించింది అయినా సరే మనం విధిగాస్వీకరించాలి. దానినిజీర్ణించుకోవాలి తోడ్తో ఆధునిక శాస్త్ర, సాంస్కృతికాభివృద్ధి వెలుగులో, మహోన్నతమైన మన పురాతన సాంస్కృతిక వారసత్వాన్ని గురించి అంచనా కట్టుకోవాలి. ('పీపుల్సు చైనా' 22వ సంచికకు అనుబంధం, సెప్టెంబర్ 1956.)

తిరిగి 1958 మే నెలలో 8వ పార్టీ మహాసభ రెండవ సమావేశం జరిగింది. అందులో లీషావ్ చీ తన రాజకీయ నివేదికను ప్రవేశపెడుతూ, సాంస్కృతిక విప్లవాన్ని ఆ సూత్రాలకు అనుగుణంగానే నిర్వచించారు. "అర్థిక రాజకీయ, సిద్ధాంత రంగాలలో సోషల్టు విప్లవాన్ని పూర్తిచేస్తూ, అంచెలంచలుగా సాంకేతిక విప్లవాన్ని సాగించాలి." అని చెప్పారు. ('పెకింగ్ రెవ్యూ' సంపుటి 1, సంచిక 14 1958 జూన్ 3, 1958)

సాంస్కృతిక విప్లవ ప్రధాన కర్తవ్యాలను ఆయన యీ నివేదికలో పునర్నిర్వచించారు, నిరక్షరాస్యతా నిర్మూలన, ప్రాథమిక పున్నత విద్యలు, పరిశోధన రంగం యిత్యాదిలో సాధింపవలసిన కర్తవ్యాలతోపాటు, దేశంలోని జాతీయ అల్పసంఖ్యాకవర్గాలు వాడే వివిధ భాషలకు కొత్తగాలిపుల్ని సృష్టించడం, హాన్ ప్రజలువాడే చైనీస్ సంస్కరించడమూ అవసరమని పేర్కొన్నారు. ఆయన తమ నివేదికలో మరో ముఖ్యమైన అదనపు అంశాన్ని గూడా చెప్పారు.

"బహుళ సంఖ్యలో వుండే ఒక పెద్ద గ్రామిక మేధావి వర్గాన్ని సృష్టించుకోవాలి ఇందుకోసం కొత్తవారికి శిక్షణ గరపాలి. పాత వారిని సూతన అవసరాలకు అనుపుగా మల్చుకోవాలి. లక్షల కోట్ల సంఖ్యలో సాంకేతికులను, ప్రౌఢ సర్లను, ఉపాధ్యాయులను, శాస్త్రవేత్తలను, పాత్రికేయులను, రచయితలనూ, కళాకారులను, మార్క్సిస్టు సిద్ధాంత వేత్తలను తయారుచేసుకోవాలి"

(అదే పత్రిక)

"వంద పుష్పాలు వికసింప నిద్దాం" ఏమైంది?

1956-1958 సంవత్సరాలలో చైనాకమ్యూనిస్టుపార్టీ నాయకులు సాంస్కృతిక విప్లవపరిధినీ, తద్వారా సాధింపవలసిన కర్తవ్యాలగురించి యెలా యోచించేవారో చూపడానికి పైవ్యాఖ్యలను విపులంగా ఉదహరించాం, బూర్జువా, భ్యూస్వామిక సిద్ధాంతాల నిర్మూలన, మితవాద, బూర్జువా పెడదోరణుల దిద్దుబాటు అనే అంశాలు గూడా వాటిల్లోనూ ప్రస్తావింపడం జరిగింది. ఇందుకోసం వారు వార్డీలోనూ, ప్రజలమధ్య కూడా ఉద్యమాలను నిర్వహించారు. సాంస్కృతిక, విద్యారంగాలలో "వంద పుష్పాలను వికసింపనిద్దాం"అనే సిద్ధాంతాన్ని వారు అమలు జరిపారు. ఈ అంశాన్ని 8వ పార్టీ కాంగ్రెస్ తీర్మానంలో సాంస్కృతిక రంగానికి సంబంధించిన విభాగంలో యీ క్రింది విధంగా నిర్వచించారు.

"విజ్ఞాన శాస్త్రాలు, కళలూ సమగ్రంగా వికసించాలంటే, పలు రకాల పుష్పాలను వికసించనీయడం, విభిన్న సిద్ధాంతాల మధ్య పోటీని అనుమతించడం' అనే విధానాన్ని ఖచ్చితంగా అమలు జరపాలి. విజ్ఞాన శాస్త్ర, కళా రంగాలమీద, పరిపాలనా యంత్రాంగం ద్వారా, యేకపక్షమైన ఆంక్షలు విధించడం తప్పు" మావో సేటుంగ్ 1957 ఫిబ్రవరిలో, దీంచింది. సోవియట్ యూనియన్ అందజేసిన సోదరభావ ప్రేరితమైన తోడ్పాటు ద్వారా దేశంలో 140 పెద్ద పారిశ్రామిక పథకాలు, మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేయబడ్డవి. సోషల్టు పారిశ్రామికీకరణకు పునాది యేర్పాటు చేయబడింది.

సోషలిస్టు పారిశ్రామికీకరణను నిలకడగా కొనసాగించుకుంటూ భారీపరిశ్రమల నిర్మాణమూ దానికి జతగా వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమల నిర్మాణమూ వ్యవసాయరంగ ఆధునీకరణ జరుపుకోవలసిన తరుణం వచ్చింది. భారీపరిశ్రమలకు ప్రాధాన్యత యిస్తూనే యిది చేయవలసి వుండింది.

వారు వ్యవసాయ సంస్కరణల కార్యక్రమాన్ని పూర్తి చేశారు. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలను 90 శాతం సహకార సంఘాలలోకి సమీకరించారు. ఈ సహకార ప్రాతిపదికను విస్తరింపజేసుకొంటూ దానిని మరింత పటిష్టం చేసుకుంటూ, వ్యవసాయ రంగాన్ని ఆధునికం చేయడం, యాంత్రీకరణ అమలు జరపాల్సిన దశకు చేరుకున్నారు.

అల్ప సంఖ్యాక జాతుల ప్రజలు నివసించే దేశ ప్రాంతాల్లో, ఎలాంటి తొందరపాటు లేకుండా, ఆ ప్రాంతాల ప్రజలతో సంప్రదించి, వారికి నచ్చజెప్పి శాంతియుతంగా ప్రజాస్వామిక సంస్కరణలు అమలు జరపవలసిన సోషల్టు పరివర్తన సాధింపవలసిన తరుణం వచ్చింది. జాతీయ బూర్జువావర్గానికి చెందిన పరిశ్రమలను, ప్రభుత్వ సంస్థలతో కలిపి ఉమ్మడి యాజమాన్య సంస్థలుగా మార్చడం అప్పటికే జరిగింది. వాటిని సమాజపరం చేసి, దోపిడీవర్గాన్ని పూర్తిగారద్దుచేసేందుకు సన్నాహం చేయవలసిన తరుణం వచ్చింది.

లోగడ వివరించిన సాంస్కృతిక విప్లవ కార్యక్రమం యీ లక్ష్య సాధనకు, శాస్త్రీయమైన పద్ధతిలో అంచెలవారిగా పురోభివృద్ధి సాధించేటందుకు అత్యంత అనువుగా వుంది.

దారి తప్పిన స్థితి

అయితే 1958 తరువాత చైనానాయకులు యీ సరయిన పంథానుండి గమ్యంనుండి వైదొలగ నారంభించారు. హంగెరీలో సంభవించిన ప్రతీఘాత విప్లవమూ, పశ్చిమదేశాల్లోను, అగ్నేయాసియాలోనూ, అమెరికా దురాక్రమణ దర్పాలు పెరుగుదల, వారిని ప్రభావితం చేసివుండవచ్చు. 1958 మేలో చైనా జాతీయకాంగ్రెస్ రెండవ సమావేశం నాటికే వారి విధానంలో ఒకకొత్తమార్పువచ్చేసింది.

ఈ సమావేశానికి సమర్పించబడిన నివేదికలో వారు తమ దేశం 'ఉరుకులు పరుగులతో' ముందుకు సాగే అభివృద్ధి స్థితికి చేరుకున్నదని నిర్వచించారు. పారిశ్రామికాభివృద్ధి రేటును పెద్దగా పెంచడమనే తమ భావానికి వారు 1958 నుండి 15 సంవత్సరాల వ్యవధిలో బ్రిటన్ పారిశ్రామికోత్పత్తి స్థాయిని అందుకొని,దాన్ని అధిగమించడం అనే నినాదరూపం యిచ్చారు. రైతాంగ సహకార వ్యవస్థను సంఘటిత పరచడమేకాకుండా,యాంత్రీకరణకు, ఆధునికీకరణకు అవసరమైన ప్రాతిపదికలు ఏర్పడేవరకు వేచివుండటం అవసరం లేదనీ, అ సమస్యలను సూతన

(మిగతా 6 వ పేజీలో)

సహకార దుకాణాల అభివృద్ధికి మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 11

పట్టణ ప్రాంతాలలో, సహకార స్టోరులను ఎక్కువగా నెలకొల్పాలని నేడిక్కడ జరిగిన రాష్ట్రసహకార మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఇందుకు వీలుగా రాష్ట్ర మంత్రులు ఒక పథకాన్ని ఆమోదించారు.

ఉత్పత్తిలో 20 శాతాన్ని కనీసం సహకార దుకాణాలద్వారా పంపిణీ చేయాలని సమావేశం నిర్ణయించింది.

గ్రామీణ ప్రాంతాల జనాభాలో 30 శాతం మందికి సహకార దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల్ని సప్లయి చేయాలని నిర్ణయించారు.

ఈ పథకాల ద్వారా ఆధిక ధరలను నిరోధించవచ్చునని మంత్రులు భావించారు.

పంటలపై రుణాలను మంజూరు చేసే పథకాన్ని 1967 లోగా అన్ని రాష్ట్రాలకు, విస్తరింపచేయాలని నిశ్చయించారు.

ఈ సమావేశానికి రాష్ట్రాల సహకారశాఖ మంత్రులు, సహకార సంఘాల రిజిస్ట్రార్లు, సహకారశాఖ ఉద్యోగులు, ప్రణాళికా సంఘ నిపుణులు హాజరయ్యారు.

సమావేశాన్ని కేంద్ర ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తూ వినియోగ సహకార దుకాణాలు మార్కెట్టులో పిరిగిగా తలెత్తడంద్వారా మన పంపిణీ వ్యవస్థలో ఆరోగ్యకరమయిన పరిణామాన్ని తీసుకరాగలవనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అస్సాంలో

అస్సాంలేఖ

"అస్సాం బంద్" విరమణ ఎందుకు జరిగింది?

అస్సాంలోని ఆహార పరిస్థితిని, రాజకీయ పరిస్థితిని వివరిస్తూ ఐ. పి. ఏ. ప్రత్యేక విలేకరి పంపిన లేఖను ఇక్కడ ప్రకటిస్తున్నాము. సెప్టెంబరు 9వ తేదీన జరుగవలసిన 'అస్సాంబంద్'ను అస్సాం సంయుక్త ఆందోళన పరిషత్ ఏ పరిస్థితిలో, ఎందుకు విరమించిందో ఈ లేఖలో వివరించబడింది.

—సం)

అస్సాంలో ఆహార పరిస్థితి అత్యంతక్లిష్టంగావుంది. కొన్ని ప్రాంతాలలో అనేకమంది ప్రజలు ఆకలి జ్వాలలకు నిజంగా ఆహుతి అవుతున్నారనే వార్తలందుతున్నాయి. ఈ వాస్తవాన్ని అధికారులు అంగీకరించరు.

గోల్పారా జిల్లాలోని హెచ్చు ప్రాంతాలు గారోహిల్స్‌జిల్లా మొత్తంగాను క్షామానికి గురిఅవుతున్నవి. గారోహిల్స్ జిల్లాలోని స్థానిక గిరిజనులకు గోధుమ పదార్థాలు తినే అలవాటులేదు. అసలు గోధుమపదార్థాలతో ఎలా వంట చేసుకోవాలో కూడా వారికి తెలియదు.

కొంతకాలం క్రితం జిల్లా కేంద్రమైన తురాలోని గారోప్రజలకు గోధుమపిండి సరఫరా చేశారు. గారో స్త్రీలు ఆనేకమంది. డిప్యూటీ కమిషనర్‌ను చుట్టుముట్టి. గోధుమ పిండికి బదులు బియ్యం సరఫరా చేయాలని, లేకపోతే తాము అక్కడనుండి కదలబోమని బైఠాయించారు. ఆశాంతి పరిస్థితి ఏర్పడింది. ప్రజల కోర్కెలను తీర్చడం ద్వారా డిప్యూటీ కమిషనర్ ఆ పరిస్థితిని శాంతపర్చగలిగారు.

అయితే, ఆ జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో పరిస్థితి చాలా క్లిష్టంగావుంది. అక్కడ ఏ వ్యాపారులూ, గోధుమ పిండిని అమ్మడానికి సాహసించడంలేదు. గోధుమ పిండి పేరెత్తితే, స్థానిక ప్రజలు భగ్గుమనుండిపోతున్నారు.

ఒకసారి వ్యాపారులు ఎంతో నచ్చజెప్పిన పిమ్మట కొందరు స్థానికులు గోధుమ పిండిని కొనుక్కొని వెళ్ళారు. బియ్యం వండినట్లే ఈ పిండిని వండారు. అది తినడానికి వీల్లేకుండా తయారైంది. గారో స్త్రీలు దానిని వ్యాపారులపద్దకు తీసుకెళ్ళి దీనిని మీరే తినండి అని పట్టుబట్టారు. అప్పటినుంచి గారో ప్రజలు గోధుమ పిండిని అంటుట్టే ప్రయత్నాన్ని విరమించారు.

కొన్ని మారుమూల గ్రామాలలో కిలో బియ్యం మూడు రూపాయలదాకా పుంది, ఈ ధరకు బియ్యం కొనుగోలుచేసే శాహుకారులే ప్రజలలో అత్యధికులకు లేకపోవడమే వారే చెప్పనవసరం లేదు. అందుచేత వారు అడిగినంతకు తింటూ కాలక్షేపం చేస్తున్నారు.

గోల్పారా జిల్లాలోనూ కాటకానికి బాగా గురి అవుతున్నది మెదాన ప్రాంతాలలోని గిరిజనులైన కదారేలు బదోలు మున్నగువారే. బియ్యంకోసం, ధాన్యంకోసం బిడ్డలను అమ్ముకున్న దారుణాలు అనేకం జరిగాయి.

కోక్రాజహార్ సబ్ డివిజన్‌లోని సిల్లీ పోలీస్టేషన్ అధీనంలోగల రెండు గ్రామాలలో ఎందరో తమ సిల్లలను ఈ పద్ధతిగా అమ్ముకొన్నారని తెలుపుతూ, పేర్లతో సహా ఒక అతివాద పత్రిక ప్రకటించింది, అపత్రిక గర్గిన స్థితిలో ప్రభుత్వం లేదు. అయితే ప్రజల మధ్య వైరుధ్యాలను సరైనపద్ధతుల్లో పరిష్కరించడం' అనే శీర్షికతో ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలోని సూత్రీకరణలకు అనుగుణంగా లోగడ వివరాన్ని 1958 లో కొత్తహద్దు చేశారు. దానిపదును పెంచారు. 'వందపుష్పాల్ని వికసింపనివ్వండి అనే సూత్రీకరణ యథాతథంగానే అట్టిపెట్టబడినా. "విజ్ఞానశాస్త్ర, కళారంగాల్లో అభివృద్ధిసాధనకు ప్రజలమధ్య వైరుధ్యాల పరిష్కార సాధనకూ అదే శాస్త్రీయమైన మార్గిస్టువంతా అని వ్యాఖ్యానించినా, సోషలిజాన్ని ధ్వంసం చేసి, పెట్టుబడిదారీ వ్యవస్థను పునఃప్రతిష్ఠించ జూచే, శక్తుల మాటలూ చేతలూ యీ సూత్రాన్ని వర్తింపజేయ వీల్లేదని స్పష్టం చేశారు. ఇలాంటి 'విషవిత్తులు' పెరిగి ప్రజల్ని ఎదుర్కొనడం సాగిస్తే, వాటిని నిష్కర్షగా ఖండించి తీర్చివేస్తేనే, వాటిని యేరిపారవేయవలసిందేనని అన్నారు.

మొత్తానికి 1956, 1958 నాటి చైనా పార్టీ నాయకత్వపు సాంస్కృతిక విప్లవాన్ని గురించిన అవగాహన యిది. వారు తమ పార్టీ నాయకత్వాన, అభివృద్ధి నిరోధక, మితవాదధోరణులతో పోరాడిన వివరమూ, పెడదోరణులను మార్చేందుకు నిర్వహించిన పుర్వపాల తీరూ యిది.

3

పెడదారి

సహేతుకమైన, మార్క్సిస్టు లెనినిస్టు సూత్రబద్ధమైన సాంస్కృతిక విప్లవ కార్యక్రమాన్ని చేపట్టి దానికి విపులమైన, శుద్ధి కార్యక్రమాన్ని జతపరచి అంచెలంచెలుగా, బూర్జువా మితవాద ప్రతిఘటనను, విధ్వంసక చర్యలనూ ప్రతిఘటించేటందుకు, స్థిరమైన ఫలితాల్ని సాధించేందుకు అనువుగా పుండిన వారి కార్యక్రమం, నేటి స్థితికి దిగజారి పోవడానికి, ఉన్మత్త కార్యకలాపాలుగా పరిణమించడానికి కారణమేమిటి?

నేటి పరిస్థితిని అర్థం చేసుకొనేటందుకు, 1956 నాటి 8వ పార్టీ కాంగ్రెస్ దరిమిలా జరిగిన వివిధ పరిణామాల్ని సమీక్షించుకోవడం అవసరం. దేశవిముక్తి అనంతరం జరిగిన తొలిపార్టీ మహాసభ అది. సోషల్టు నిర్మాణం కోసం పుద్దేశించిన ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఫలప్రదంగా పూర్తి అవుతున్నతరుణంలో చరిత్రాత్మకమైన ఆ మహాసభ జరిగింది. ప్రధానమైన సోషల్టు విప్లవం సాధింపబడింది అని, "వెనుకబాటు స్థితిలోపున్న వ్యావసాయిక దేశాన్ని అభివృద్ధికరమైన సోషల్టు, పారిశ్రామిక దేశంగా పరిణమింపజేయడం" లక్షణం చేబట్టాల్సిన కర్తవ్యమని ఆ మహాసభ సబబుగానే సూత్రీకరించింది.

ఈప్రధాన కర్తవ్యసాధనకోసం మహాసభ సరైన ఒకసాధారణ పంథానుగూడా రూపొందించింది. సోవియట్ యూనియన్ అందజేసిన ప్రతిపాదనలు, మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తిచేయబ

జీవన పరిస్థితుల బాగు సేతకై తెల్లచొక్కా, నల్లచొక్కా భేదాలను ఆవలపెట్టి ఐక్యాందోళన

గుంటూరు బహిరంగసభలో ఉద్యోగసంఘ నాయకుల ప్రసంగాలు: ఏలూరు, విశాఖపట్నం మున్నగుచోట్ల ప్రదర్శనలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, అక్టోబరు 11

'ఒకప్పుడు తెల్లచొక్కా ఉద్యోగులు, కార్మికులతో కలసి పనిచేయమన్ని, స్వయంగా భావించెడివారు. కాని, ఐక్యపోరాటాలు కొనసాగిస్తే తప్ప, ఏ ఒక్కరి సమస్యా పరిష్కారంకాదని అనుభవం నేర్పింది. దానికి ప్రతీకగానే పుద్యోగుల కార్మికుల సమన్వయ సమితి రూపొందింది. ఈ మార్పు శుభసూచకం' అని నిన్న గాంధీ పార్కులో జరిగిన బహిరంగసభలో మాట్లాడిన ఉపాధ్యాయ, ఎన్, జి, ఓ. నాయకులు నొక్కి చెప్పారు.

[ఈ వార్తను ఇతివరకు ప్రకటించాం. యిప్పుడు విపరంగా యిస్తున్నాం-సం.]

6000 మందికి పైగా ప్రజలు హాజరైన ఈ సభ ప్రభుత్వ ఉద్యోగుల, కార్మికుల సమితి అధ్వర్యాన జరిగింది.

సభకు జిల్లా యన్. జి. వో. ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పెలుగొండయ్య అధ్యక్షతవహించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సి.సత్యనారాయణ మాట్లాడుతూ ఇట్లా అన్నారు.

"ఇంతటి బ్రహ్మాండమైన సభను ఏర్పాటు చేసినందుకు సమన్వయ సమితి కార్యకర్తలకూ, ప్రజలకూ మీకూ నా అభినందనలు. కార్మికులు, మధ్యతరగతి పుద్యోగులకు అవసరమైన దైనందిన వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుట వలన, ఆహార సమస్య తరతమ భేదాలను మరపించి అందరినీ ఐక్యపరచింది. ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేకాక, యావద్భారత దేశం ఈ దశను చేయనుంటున్నది."

కరువుకు కారణాలు

కరువు పరిస్థితులు ఏర్పడుటకుగల కారణాలను వివరిస్తూ ఆయన ఇలా అన్నారు.

"ప్రభుత్వ అర్థిక విధానాలే ధరల పెరుగుదలకు ముఖ్యకారణం. పున్న వారిని మరింత పున్నవారిగా పేదవారిని మరింత పేదవారిగా చేయువిధానాలను, ప్రభుత్వం అనుసరిస్తున్నది.

మహలనోబిస్ కమిటీ కరువు పరిస్థితులు ఏర్పడుటకుగల కారణాలను వివరిస్తూ దేశంలోని సంపద అంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరింప బడుటయే కరువుకు ప్రధాన కారణమని వివరించింది.

ప్రణాళికలు విజయవంతమయ్యే మార్గం

విదేశ యాత్రలపలన ప్రభుత్వ ప్రణాళికలు విజయవంతం కానేరవు. అందుకు బ్యాంకులను జాతీయంచేయాలి. బ్యాంకు ఉద్యోగులు సైతం బ్యాంకులను జాతీయం చేయాలని తీర్మానించారు.

కమిషన్‌ల తతంగం

ప్రభుత్వం కమిషన్‌లను నియమిస్తున్నది. రిపోర్టులు వస్తున్నాయి. కాని వాటిని అమలుపరచకుండా ప్రభుత్వం జాగుచేస్తున్నది. పుపాధ్యాయుల స్థితిగతుల పరిశీలనకు కొఠారి నాయకత్వాన ఒక కమిషనును నియమించింది. దాని సిఫార్సులోని అంశాలు ఉపాధ్యాయులు ఆశించినట్లు లేవు.

విద్యార్థులు పడిపోతున్నదనుటా ప్రభుత్వము ఉపాధ్యాయుల జీతాలు పెంచుటను నిరాకరిస్తున్నది.

ఉపాధ్యాయులు కొఠారి కమిషన్ రిపోర్టులోవున్న మోసాన్ని అర్థం చేసుకోవాలి. డి. ఏ. తో కలిపి 115 రూపాయలు చాలు అని కొఠారి కమీషన్ రిపోర్టు సూచించింది. జీతాలు పెంచ కష్టం ద్వారా చేసుకోట్టి సంపాదించుకొంటున్నవేకాని, దయాదాక్షిణ్యవలనకాదు. ఈ ప్రభుత్వానికి విద్య పైన గౌరవం లేనందిని. 20 సంవత్సరాలైన నిండని విద్యార్థులను కార్మికంచుకున్నది.

వేరొక కాలేజీలో ప్రిన్సిపాల్ గదిలోనే విద్యార్థులను బారంగా లాఠీఛార్జీచేశారు. ఆందోళన దెంతేగుటకు బాధ్యులు విద్యార్థులుకాదు, ప్రభుత్వమే: ఉత్తరప్రదేశ్‌లో హింసను రేపుదెవరు:

నాణ్యత ప్రణాళికాంతానికి ప్రజల జీవన స్థాయి నాలుగురెట్లు పెరుగుతుందని చెబుతున్నారు. ఇది వట్టి ఉత్ప్రేక్షలేకాకుండా మాత్రమే ప్రజాస్వామ్యపథం సంప్రదాయ రక్షణకు కవచంగా ఉపయోగపడుతున్నది.

ఐక్యపోరాటాలే మార్గం

ఇది కాలేజీలకు కేంద్రం. యు. జి. వి. రికమెండేషన్లు అమలు జరగాలన్నా ఇతరులతో కలసి పోరాడక తప్పదు. మన సమస్యలు ఐక్యకార్యాచరణద్వారా ఆందోళనచేసి సాధించుకోవలిసిన పరిస్థితి వేరేమార్గం లేదు."

శ్రీరాములు ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ యన్. జి. వో. ల. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు ఇలా అన్నారు.

"పదిసంవత్సరాల క్రితం చదువుకున్నవారు. తెల్లచొక్కా ఉద్యోగులు, కార్మికులతో కలసి తిరుగుటయే నాదుద్దాగా భావించేవారు. ఆ రోజులు పోయి వ్రొత్త వర్గ విద్యసంచయ సంతోషం. పరిస్థితులు అతి దారుణంగా మారిపోతున్నాయి.

నీటిలో, ఆంధ్రప్రదేశ్ మర్నుగుచోట్ల ప్రభుత్వ దుమన పరిపాలనం పెచ్చుమీరింది. మైదాపట్ ఉద్యోగులూ కార్మికులూ కలసి పనిచేసినట్లయితే ప్రభుత్వం అల్లాడిస్తుంది. ఎన్. జి. వో. హోమును వారు చేయకొన్నారు. అక్కడ నుండి ఒక బ్రహ్మాండమైన ఊరేగింపు పట్టణ ముఖ్య వీధులగుండా సాగింది.

ఊరేగింపులో మైక్ అమర్చిన జీపు నుండి నినాదాలు ఇస్తూండగా ప్రదర్శకులు ప్రతినినాదాలు ఇచ్చారు. ప్రదర్శకులు తమ తమ సంఘాల జండాలతోను, ధ్వజస్తంభాలతోను, ప్లేకార్డుల చేతబూని క్రమశిక్షణతో నడిచారు. ఊరేగింపులో యన్. జి. వోలు ఉపాధ్యాయులు మెడికల్. ఆర్. టి. సి ఎంప్లాయిస్. ఆర్. టి. సి. పోర్టర్సు, పీ డీ. సిగర్, జూట్ తదితర పరిశ్రమలకు చెందిన కార్మికులు వున్నారు. నాలవ తరగతి ఉద్యోగుల సంఖ్య గణనీయమైనది ప్రదర్శకులు పే కమీషన్ రిపోర్టు వెంటనే ప్రకటించారి. ధరలను అదుపుపోపెట్టాలి. వేతనాలు 25 శాతం పెంచాలి. బ్యాంకులను జాతీయం చేయాలి. ఆటోమేషన్ ఆపు చేయాలి. ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలు ఇచ్చారు.

ఊరేగింపు పై. యం. హెచ్. ఎ. అవరణలోకి చేరిన తరువాత. అక్కడ బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. బహిరంగసభకు ఏన్. జి. ఓ. సంఘ అసోసియేషన్ ప్రసిడెంటు శ్రీ వి. వి. యస్. సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో సమన్వయసమితి కన్వీనర్ శ్రీ మాదెళ్ళ నర్సింహారావు ఉద్యోగుల కార్మికుల కోర్కెలను వివరించుతూ. ఉపన్యసకులను పరిచయంచేసి అహ్వానించారు. సభలో వివిధసంఘాలకు చెందిన ప్రతినిధులు శ్రీ వి. వసంతరాజు (ఎన్.జి.వో.) శ్రీ. కె. అప్పారావు (వర్గవ తరగతి ఉద్యోగుల సంఘం) శ్రీ నోరి రామశర్మ (టీచర్సుగిల్డు). శ్రీ యం. రాజగోపాలరావు (ఎలిమెంటరీ టీచర్సు ఫెడరేషన్) తదితరులు తమ సమస్యలను వివరిస్తూ ఉపన్యసించారు.

ఆ తరువాత కాననసభ్యులు శ్రీ అన్నలూరి సర్వేశ్వరరావు, లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి వి.నిర్మలాదేవి. శ్రీ అన్నే వెంకటేశ్వరరావు (మార్క్సిస్టు కమ్యూనిస్టు) ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

సభలో ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదింపబడినాయి.

ప్రధాన తీర్మానంలో నియమిత అదాయంగల ఉద్యోగులు, కార్మికులు గుర్తింపు నిలువ తగ్గింపువలన, ధరలు పెరుగుటవలన, కృత్రిమంగా ఆహారకొరత సృష్టింపబడుటం వలన, రిట్రెంచిమెంటు, లేఅఫ్స్, క్లోజ్సు, ఆటోమేషన్, ప్రజాస్వామిక హక్కులమీద, ట్రేడ్ యూనియన్ హక్కులమీద దాడి జరగడంలాంటి ఆనర్థకారాలవలన విపరీత బాధలకు గురికావడం జరుగుతున్నదని వివరించారు. ప్రభుత్వ పనులనిలిపివేసి నిర్లక్ష్య, ఉదాసీన వైఖరికి అసమ్మతి తెలుపబడింది. తమ 20 కోర్కెలను ఆమోదింపవలసినదిగా డిమాండు చేశారు.

పట్టణంలోగల ఆర్. టి. సి. డిపో కార్మికులు తమ కోర్కెల సాధనకై జరుపుతున్న నిరాహార దీక్షకు తమ సానుభూతి తెలుపుతూ ఆర్. టి. సి అధికారులు వెంటనే కలుగజేసుకొని సమస్యల పరిష్కారం కొరకు పూనుకొనవలసినదిగా కోరారు.

సమస్యల కమిటీ కన్వీనర్ శ్రీ యం. రాజగోపాలరావు వందన సమర్పణతో సభ ముగిసింది. (వి వి)

విశాఖపట్నంలో

రాష్ట్ర సంయుక్త కార్యాచరణ సమితి. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన నిరసన సభ జరిగింది. ప్రదేశ్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.గుప్తమూర్తి అధ్యక్షతవహించారు, కార్మికులు, ఉద్యోగులు పెరిగిన ధరలకు సాగుతున్న దోపిడీకి నానాట దెబ్బతిని పోతున్నారనీ, పుద్యోగవకాశాలు పెరగకపోగా ఎదుద్యోగం, బర్తరఫులు పుద్యోగులను పీడిస్తున్నాయని అధ్యక్షులు చెప్పారు దోపిడిన్ని వ్యాపారంచేస్తున్న ప్రభుత్వం కనీసం తన ఆధ్వర్యాన ఉన్న పరిశ్రమల్లోగాని, సర్వీసులలోగాని తన జీతాలను, చివ్వీ లక్ష్యాలను అమలు జరుపక నిరాకరిస్తూ ఎదుటవారిని అమలు జరుపమని ఆదేశిస్తున్నదని విమర్శించారు.

తరువాత సంయుక్త కార్యాచరణ సమితి రూపొందించిన కోర్కెల ప్రణాళికను ఆమోదించి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులను పంపుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు:

తమపరి జిల్లా సంయుక్త కార్యాచరణ సమితి ఏర్పాటు చేసిన పూర్తేగింపులోనూ, బహిరంగ సభలోనూ 800 మంది వైద్య పుద్యోగులు పాల్గొన్నారు.

గుణపవరంలో

ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ ఆదేశానుసారం గుణపవరం సమితి ఏర్పాటులోని పుద్యోగులందరు సమితి మేనేజరు శ్రీ పి. సుబ్బిరెడ్డి గారధ్యక్షతను సమావేశమై, పుద్యోగి సంఘాలతో రూపొందించబడిన తీర్మానములను ఆమోదించి ప్రభుత్వానికి పంపారు.

అమలాపురంలో

జూన్ నెలలో తూర్పుగోదావరిజిల్లా అమలాపురంలో

(మిగతా 4 వ పేజీలో)

నూజివీడు తాలూకాలో వర్షాభావం

నూజివీడు, అక్టోబరు 11

కృష్ణాజిల్లా, నూజివీడు తాలూకాలో గత నెల రోజులనుండి వర్షాలు లేనందున ముఖ్యంగా రమణక్కపేట పిర్కాగ్రామాల్లో పంటలాలు ఎండిపోవుచున్నవి. అక్కడక్కడ, పొట్టదశలో వేసిన తెల్ల ఎండిపోతున్నవి. గత రెండు, మూడు సంవత్సరాలుగా సరి పంట సరిగా పండక యీ సంవత్సరమైన పంటలు పండుతాయని ఆశించిన రైతాంగం యీ వర్షాభావ పరిస్థితికి అందోళనచెందుచున్నారు. మెట్ట పత్తలు, జొన్న, ఉలవ వగైరాలు వేయుటకు కూడా వీలు లేనుండాపోయి, వారం లోపుగా వర్షంపడక పోతే నూజివీడు తాలూకాలో మరల యీ సంవత్సరం కూడా పంటలుపోయే ప్రమాదం ఏర్పడినది. (వి. వి.)

ఉత్తరప్రదేశ్‌లో సగభాగంలో వర్షాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 11

ఉత్తరప్రదేశ్‌లో సగభాగంలో ఈ ఏడు వర్షాలు పడలేదని ముఖ్యమంత్రి శ్రీ చరణ్ శ్రీ సుచేతా కృపాలానీ నేడిక్కడ చెప్పారు.

24 జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడినవి. ప్రభుత్వం ఇతివరకే వర్షాభావ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించినదీ. మరో పది జిల్లాలలో పరిస్థితులు అధ్వాన్నమవుతున్న వనీ వాటినికూడా కొరత ప్రాంతాలుగా ప్రకటించాలసిన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వరిసంటలో 50-57 శాతం దెబ్బతిన్నదని ఆలస్యంగా చేతికందే పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుందని అన్నారు.

కృష్ణాజిల్లా అధికారుల చర్యకు శ్రీ తిమ్మారెడ్డి హర్షం

బియ్యంధర తగ్గింపుపై

హైద్రాబాద్, అక్టోబరు 11

కిలో బియ్యం 61 పైసలు అమ్మింపదానికి, కృష్ణాజిల్లా అధికారులు తీసుకొన్న చర్యలకు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ సి. తిమ్మారెడ్డి నేడు హర్షం ప్రకటించారు.

శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ ఇది విజ్ఞతతో గూడిన నిర్ణయం అని అన్నారు.

హద్దుమీరిన కొండాపురం పెత్తందార్లు

అదివరకటి దౌర్జన్యాలపై విచారించి అధికార్లు వెళ్ళగానే తిరిగి దౌర్జన్యాలు

కావలి, అక్టోబరు 11

నెల్లూరుజిల్లా కావలి తాలూకా, కొండాపురము గ్రామంలో గ్రామ హరిజనులపై పెత్తందార్లు గత ఆగస్టులో దాడిచేసి విపరీతంగాకొట్టిన విషయమై జరిగిన ఆందోళన వల్ల అక్టోబరు 1 వతేదీన అసెంబ్లీ పోలీసు సూపరింటెండెంటు (కంబుబూరు) కలిగిరి పోలీసుస్టేషను సబ్ యిన్‌స్పెక్టరు పోలీసు విచారణకు వచ్చారు. విచారణలో సుమారు 30 మంది హరిజనులు పాల్గొని తమకు జరిగిన అన్యాయాన్ని గూర్చి వివరంగా తెల్పుకొన్నారు. ఈ విచారణ సందర్భములో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కల్లూరి చంద్రమౌళి పాల్గొన్నారు. అధికారులిద్దరు హరిజనవాడకు వచ్చి పెత్తందార్లు పీకిపేసిన ఇండ్లను కంట్లార చూచారు.

ఈ విచారణ అంతా పూర్తి చేసుకొని అపాయంత్రం సుమారు 4 గంటలకు పోలీసు అధికార్లు గ్రామం వదిలి వెళ్ళారు. ఆ వెంటనే గ్రామ పంచాయతీ సర్పంచ్ పోలనేని మూల కొండయ్య, పాటిబండ్ల రాములు, రామినేని మూలకొండయ్య, చిమ్మిరి పిల్లయ్య, చిమ్మిరి నరసింహము అనువారలు నాగమారి వెంకటేశ్వర్లు (మైత్రులు) వైకి దూకి 'ఏమిరా నీవు మాల, మాదిగ వారికి పుట్టావా?' అని దూషణలు తిట్టి వెంకటేశ్వర్లును రామినేని మూలకొండయ్య చెంపమీద కొట్టారు. పాటిబండ్ల రాములు తన చెప్పుతో నెత్తిమీద కొట్టి అవమాన పర్చారు. ఇది జరుగునప్పుడు కంట్లార చూసిన వారున్నారు. వీరు బహిరంగంగా దీన్ని చెప్పుటకు పెత్తందార్లను చూచి భయపడుచున్నారు. కానర కొండాపురంలో రెండవ సారికూడ పెత్తందార్ల దౌర్జన్యదర్యలు చేసిన వెంటనే యథేచ్ఛగా ప్రభుత్వ పోలీసు అధికార్లు నిందితులను దౌర్జన్యచర్యలు చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని గ్రామంలో శాంతి కలుగచేయాలని ప్రభుత్వానికి పోలీసుశాఖ వారిని కోరుతూ వీరి దర్యలు ఖండిస్తూ కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ షేక

(మిగతా 4 వ పేజీలో)

చీరాలలో బియ్యం సరఫరా ఏర్పాట్లపై కలెక్టరుకు విజ్ఞప్తి

ట్రేడ్ యూనియన్ రాయబార వర్గానికి కలెక్టర్‌చే సానుకూలమైన జవాబు

చీరాల, అక్టోబరు 11

గుంటూరుజిల్లాలో ఆహారనిల్వలు తగినవిధంగా ఉన్నాయనీ ఆహార కార్పొరేషన్ నిల్వల నుండి అవసరమైన సరుకును, చీరాలలోని లైసెన్సు డీలర్లకు సప్లయి చేయిస్తామనీ తన వద్దకు రాయబారం వచ్చిన చీరాల ట్రేడ్ యూనియన్ ప్రతినిధులకు గుంటూరు కలెక్టరు వాగ్దానం చేశారు గుంటూరులో తనను కలిసికొంటే, జిల్లా సప్లయి ఆఫీసరుకు చెపుతానని కూడ తెలిపారు.

గుంటూరుజిల్లా చీరాల పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆఫీసు దేశపర్తి ఓడరేవులో మకాం చేసియున్న జిల్లా కలెక్టరును అక్టోబరు 6 వ తేదీ సాయంత్రం కలిసికొన్నారు. సంప్రతింపులలో శ్రీ యస్. రాజగోపాలరావు, శ్రీ వల్లభోలు సాంబయ్య, శ్రీ గాజుల రామలింగయ్య, శ్రీ విట్రా కోటేశ్వర్రావు (సిద్ధాంతి), శ్రీ పెడపల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

చీరాలలోని కార్మికులు ఇతర్క చేదప్రజలు అధిక ధరలకు బియ్యము, యితర జీవితావసర వస్తువులు కొనలేక నానా అవస్థలను గురి అవుతున్నారనీ, పూట పస్తులు పడుటలు విషయమైనవనీ, ప్రస్తుతము మనిక రెండు రూపాయల వంతున అమ్ముతున్నదనీ, రానున్న 2, 3 గడ్డు నెలల్లో ఈ ధరలు మరింతగా పెరుగుతాయని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారనీ. ఈ నెల 2 వ తేదీన పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తరపున నాలుగైదువేల సంతకాలతో జిల్లా కలెక్టరును, సహజిల్లా సంపంధ ఇడినవి.

అందువలన ప్రతినిధులు ప్రభావంగా పట్టణంలోని ఆహార క్షేత్ర పరిస్థితి గురించి కలెక్టరు దృష్టికి తీసుకొనివచ్చి చర్చించారు.

ఆ తరువాత చీరాల రైల్వే స్టేషన్లో బొంగు హార్కెట్టులో రవాణా అవుతున్న 9 వాగన్ల రసాయనిక ఎరువులు (యూరియా 4 వేల బస్తా) పట్టుకొనబడి నెల రోజులు దాటుతున్నా ఆ ఎరువుల శంకరం జరుగలేదనీ, కెంగవరపాడు ఎరువులు చేసే అదుపు తప్పిపోతున్నదనీ బొంగు హార్కెట్టులో యూరియా బస్తా 1 కి 70, 80 రూపాయలు అమ్ముకున్నందున 9 వాగన్ల సరుకును వంపకము చేయుంపవలసినదనా కలెక్టరును కోరారు. ఈ కేసు కోర్టుకు వెళ్ళకుండుటకు సరుకు విడుదల సమస్యపై తాసుదూరమే ఏమీచేయలేము లేకని కలెక్టర్ చెప్పారు.

చీరాలలోఅపరిచితస్సిన్నింగసమిల్లులో అదుగు కార్మికులు అక్రమంగా తొలిగింపబడిన విషయము ఆయనవద్దకి తీసికొని రాబడినది. ఈ విషయమై తనకు ఎంతవరకు అధికారమున్నదోనని సందేహాన్ని వెల్లడిస్తూ ఆ విషయమై విచారించుతానని కలెక్టరు చేయుగురించి వివరాలతో తనకొక మెమొరాండం పంపవలసిందిగా చెప్పారు.

సంప్రతింపులలో చివరి అంశంగా పుండేరు హానాణి ఓడులకు వస్తున్న వరద పరిస్థితి గురించి ప్రతినిధులు కలెక్టరు దృష్టికి తీసికొని వచ్చారు. వేటపాలెం వైపు దాగుచూపోతున్న కుందేరు ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలనుండి ఎలాంటి రిపేర్లు చేయుటకని పరిశీలనా దిగువవన మెరకపడినీ, వరద నీరు సముద్రానికి పోకుండా అలానే నిలబడి పోతుందనీ ఈ భాగం తమ అధీనంలోలేనందున చేయుటానికి వీలుపడుటలేదనీ, రుజువు. డి. అధికారులు చెపుతున్నారని. ప్రతినిధులు చెప్పారు. ఈ పరిస్థితిని గురించి వినిన తదుపరి కలెక్టరు 8, 9 తేదీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చీరాలకు వస్తున్నాడనీ ఆయనతో కలసి వరద ప్రాంతం చూడటానికిరానలనని వాగ్దానం చేశారు. (వి. వి)

ఐ. ఎల్. టి. డి. వర్కర్సు యూనియన్ గుంటూరు శాఖ

గుంటూరు, అక్టోబరు 10

ఆంధ్రప్రదేశ్ ఐ. యస్. టి. డి. కంపెనీ వర్కర్సు యూనియన్ గుంటూరు బ్రాంచి కార్యవర్గ సమావేశం యూనియన్ ఆఫీసులో మొన్న జరిగింది. బ్రాంచి ఉపాధ్యక్షులు శ్రీ కురకా బ్రహ్మానందం అధ్యక్షతవహించారు. కేంద్ర కోశాధికారి బ్రాంచి యూనియన్ అధ్యక్షులుగా యెరపేని నరసిం చేసినందుకు 2 వ హామాత్రగా పరకాలం శ్రీ జి. యస్. అర్. ఆంజనేయులు పరకణానికి సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించారు. కోశాధికారి సమర్పించిన జమాఖర్చులను ఆమోదించారు. బ్రాంచి అధ్యక్షులుగాను, కేంద్రకార్యవర్గ సభ్యులుగాను శ్రీ ఆర్. యస్. నరసింహారావును ఎన్నుకుంటూ తీర్మానించారు.

కోర్కెలను అంగీకరించకపోతే దేశవ్యాపిత ప్రత్యక్షచర్య తప్పదు

జీవితభీమా ఫీల్డు వర్కర్ల అఖిల భారత మహాసభ హెచ్చరిక

పూనా, అక్టోబరు 11

బోనస్, జీవనవ్యయ సూచీతో కరువు భత్యాన్ని సమన్వయ పరచుటకు తగిన ఆందోళన చేయటానికి జీవితభీమా ఫీల్డువర్కర్సు జాతీయ సమాఖ్య ఇక్కడ జరిగిన రెండు రోజుల మహాసభలో అఖిల భారత కార్యక్రమాన్ని రూపొందించింది.

అక్టోబరు 10 న ప్రదర్శనలు, అక్టోబరు 27 న బహిరంగసభలు, ఊరేగింపులు, నవంబరు 1 నుండి నిరంతరపు మేరకు పని, నవంబరు 21 న పార్లమెంటు ముందు ప్రదర్శన ఆ కార్యక్రమంలో పేర్కొనబడ్డాయి. తర్వాత కొనసాగింపవలసిన ఆందోళన కార్యక్రమాన్ని కార్యవర్గం సంఘం ప్రకటిస్తుందని కూడా తెలియజేశారు.

ఇటీవల జరిగిన డెవలప్‌మెంటు ఆఫీసర్ల ప్రొమోషన్‌పై ఒక తీర్మానంలో నిరసన తెలియజేశారు. యల్. ఐ. సి. నిర్ణయాలు పక్షపాతంతో కూడుకుని వున్నాయని విమర్శించింది.

ఎల్. ఐ. సి. అధికార్లు అర్హతలేనివారి విషయంలో యిచ్చిన ప్రమోషన్లపైన త్వరలో వివరణ జరపకపోతే ఈ సమస్యపైన న్యాయం సాధించడంకోసం సమాఖ్య ప్రత్యక్ష కార్యాచరణకు దిగవలసివస్తుందని హెచ్చరించింది.

చైనా రాయబార కార్యాలయ ఉద్యోగి అదృశ్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 10

న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయంలో పనిచేసే సూన్ అనే 30 సంవత్సరాల ఉద్యోగి అతి విచిత్రమైన పరిస్థితుల్లో అదృశ్యమైనాడు. గత 12 రోజులుగా ఆతను ఆఫీసు పనికి రావడం లేదు.

చైనా రాయబార కార్యాలయం ఈ విషయం భారత విదేశాంగ మంత్రిత్వశాఖకు తెలిపింది. దీనిని గురించి పోలీసులకు రిపోర్టు అందిందని పోలీసు సూపర్నెంటు చెప్పాడు.

అయినా యింతవరకూ అదృశ్యమైన చైనా వ్యక్తి జాడలు కనిపించడం లేదనీ, దర్యాప్తు సందర్భంలో చైనా రాయభార సిబ్బంది ఎలాంటి సహకారం యివ్వక నోరు మెదపక పోయినప్పటికి తాము దర్యాప్తు కొనసాగిస్తూనే ఉన్నామనీ, ఈ అద్భుత మేమిటో తేలేవరకూ తమ దర్యాప్తు కొనసాగుతుందనీ సూపర్నెంటు చెప్పారు.

బీహార్‌లో ఆహారపరిస్థితి; కేరళలో నిరుద్యోగం

ప్రణాళికా సంఘ సభ్యుడు, సింగ్ ఆందోళన

తిరువనంతపురం, అక్టోబరు 10

కేరళలో యిదివరకటి కంటె నిరుద్యోగ సమస్య పెరిగిందని తాను భావించడంలేదని, ప్రణాళికా సంఘ సభ్యుడు, శ్రీ తరలోక్ సింగ్ నేడిక్కడ అన్నారు.

అయితే ఇది చాలాపెద్ద సమస్య అని అన్నారు. శ్రీసింగ్ నిన్న యిక్కడకువచ్చారు. కేరళలో, ఉద్యోగం, నిరుద్యోగం అన్నివిషయాలపై, పరిశీలనజరుపుతున్న అధికారులతోనూ, కేరళ గవర్నరుతోనూ, ఆయన నిన్న సంప్రదించారు. ప్రణాళికా సంఘం, కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ యిలాంటి పరిశీలన జరుపడం యిదే ప్రథమం.

శ్రీ సింగ్ పత్రికలవారితో ప్రసంగిస్తూ ఈ లాంటి సర్వేమంచి ఫలితాలను ఇవ్వగలదని, అన్నారు.

సోవియట్‌లో 'దేశీయ వైద్యం' పై పరిశోధన

న్యూఢిల్లీ, అక్టోబరు 11

సోవియట్ యూనియన్ లోని ప్రముఖ శాస్త్రవేత్తలు "దేశీయ వైద్యం" పై పరిశోధన కృషిని సాగిస్తున్నారని కేంద్ర ఆరోగ్య సంక్షేమశాఖ దేశీయ వైద్య విధాన సలహాదారు డాక్టర్ ద్వారకనాథ్ నేడిక్కడ వెల్లడించారు.

ఆయన ఇటీవలనే రెండు వారాలపాటు సోవియట్‌లో పర్యటించి వచ్చారు.

ఔషధాలకు వనికివచ్చే మొక్కల విత్తనాలను సోవియట్ యూనియన్ భారతదేశానికి సరఫరా చేస్తుందని ఆయన తెలిపారు.

నటి సైరాబానూతో దిలీప్‌కుమార్ పెళ్ళి

బొంబాయి, అక్టోబరు 11

ప్రసిద్ధ సినీనటుడు శ్రీ దిలీప్‌కుమార్‌కు ఇప్పుడిప్పుడే ప్రఖ్యాతికి వస్తున్న సినీతార సైరాబానూకు ఇక్కడ పెళ్ళిజరిగినది.

పెళ్ళికి అత్యంత సన్నిహిత మిత్రులు, బంధువులుమాత్రమే ఆహ్వానింపబడినారు. కాని వధూవరులను అభినందించడానికి వేలాదిమంది ప్రజలు గేటు దెబ్బలు గుమిగూడారు. వీరిని లోపలకు రానీయకుండా అదుపాయించడానికి పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

పెళ్ళికి ఆహ్వానింపబడిన వారుసహా ఈ జనసమ్మర్దంలో లోపలికి వెళ్ళడం కష్టమయింది.

దిలీప్‌కుమార్ వయస్సు 42 ఏళ్ళు వయస్సు 22 ఏళ్ళు.

గుజరాత్‌లో డి. ఏ. పెంపు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు సాధించిన విజయం

అహ్మదాబాద్, అక్టోబరు 10

గుజరాత్‌లోని లక్ష 82 వేల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు కరువు భత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం 6 రూ. మొదలు 8 రూపాయల వరకు పెంచుతూ నేడు ప్రకటించింది. అక్టోబరు 1 వ తేదీ నుంచి ఈ పెంపుదల అమలులోకి వస్తుంది. దీనివల్ల రాష్ట్రప్రభుత్వానికి సాలీనా 2 కోట్ల 3 లక్షలు అదనంగా ఖర్చు అవుతుంది.

పంచాయతీలు, ప్రాథమిక పాఠశాలలో పోలీసు విభాగంలో పనిచేసేవారికి కూడా ఈ నిర్ణయం వర్తిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

నెలకు రు 110 లోపు జీతం తీసుకొంటున్న ఉద్యోగులందరికీ కరువు భత్యంలో రు. 6 లు పెంచుతారు.

ఈ పెంపుదలతో గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలోని వైతరగతికి చెందిన వారికి కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సరిసమానమైన కరువుభత్యం లభిస్తుంది.

పాక్ - టర్కీ అధినేతల చర్చలు

కరాచీ, అక్టోబరు 11

పాకిస్తాన్, టర్కీ అధ్యక్షులు నేడిక్కడ తమ చర్చలను తిరిగి ప్రారంభిస్తున్నారు. వారు నెండో కూటమి భవిష్యత్తును గురించి చర్చించ తున్నట్లు తెలుస్తున్నది.

గత శనివారంనాడు అధ్యక్షులు అయూబ్ ఖాన్, టర్కీ అధ్యక్షులు సిర్‌బట్‌సనే 70 నిమిషాలసేపు రావల్పిండిలో చర్చలు జరిపారు.

భారతదేశంలో నాజర్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 10

అక్టోబరు 25 వ తేదీన మూడు అరబ్ రాజ్యాల విభాగ సభ ముగిసిన మీమట ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ భారతదేశంలో రెండు రోజులపాటు అధికార హోదాలో పర్యటిస్తారని నేడిక్కడి అధికార రీత్యా ప్రకటించారు.

ఒరిస్సాలో అవినీతి ఆరోపణలు నిఘా సంఘానికి నివేదన

భువనేశ్వర్, అక్టోబరు 10

ఒరిస్సా ఫిషరీస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుపైన, మరొక ముగ్గురు అధికారులపైన వచ్చిన అవినీతి ఆరోపణలను రాష్ట్రశాసన సభ నేడు రాష్ట్ర నిఘా సంఘానికి నివేదించింది.

మైసూర్ రాష్ట్రానికి అవమానం

ఏకవ్యక్తిసంఘనియామకంపై ఉపాధ్యాయ వ్యాఖ్య

బెంగుళూరు, అక్టోబరు 10

మైసూర్, మహారాష్ట్ర కేరళ, సరిహద్దు సమస్యలను పరిశీలించడానికి, ఏకవ్యక్తి సంఘాన్ని నియమించవలసిందిగా, ప్రభుత్వానికి సిఫార్సు చేసి కాంగ్రెస్ కార్యవర్గం ఈ సంఘాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న కర్ణాటక ప్రజల వైఖరిని పూర్తిగా త్రోసివేసినందున, మైసూర్ రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఉపాధ్యాయ అన్నారు.

ఆయన నేడొక ప్రకటన యిస్తూ రాష్ట్రాన

రేడియో

శుక్రవారం అక్టోబరు 14
శక 1888 ✦ ఆశ్వయుజ 22

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, భక్తి దయం, ప్రసారవిశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 బజారు రేటు 7-00 తె. వా; 7-15 గాంధీ మార్గము; 7-40 గౌతం ప్రియంవద; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 హైద్రాబాద్ వచ; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వనితా వాణి; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హై. రిలే; 6-00 అం: వా; 6-05 వార్తాబృందం; 6-15 ప్రా.వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 పంట సీమలు; 7-00 తె. వా; 7-15 జయభేరి- రూపకం; 7-30 వీణ; 8-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామసంగీతం; 9-30 హై. రిలే; 10-00 గౌతం ప్రియంవద; 10-30 అం.వా; 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 అం. వా; 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-40 విరామసంగీతం; 7-45 సంగీత శకలం; 8-00 అం. వా; 8-15 హిం. వా; 8-30 ఖయాల్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12-30 కార్మికులకు; 1-00 వి. రిలే; 1-30 అం. వా; 1-40 చిత్ర పథ్నే; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 ప్రాచీన్ సంగీత్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 5-50 పద్యపఠనము; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ; (హైద్రాబాద్ - కడపటి మార్గమే) 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-30 విజయవాడవలె; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 సాహిత్య సంధిలి; 10-00 ఖయాల్; 10-30 అం. వా; 10-35 హిం. వా; 10-40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

211.3 మీ. (1420 కిలోసై)

ఉదయం: 6-00 వందేమాతరం, సంగీత గానం; 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7-15 సంగీత మంజరి; 7-30 నాద స్వరం; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 11-55 ప్రాంతీయ వెయిదిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 అం. వా; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వేణువు; 2-30 ప్రసార సమాప్తి.
(5-30నుండి6-40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం.వా; 6-05 ప్రాంతీయ వెయిదిగళ్; 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-40 విరామ సంగీతం; 6-45 నాద స్వరం; 7-00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7-15 జయభేరి - రూపకం తెలుగు; 7-30 విశ్వ విద్యాలయాలకు; 8-00 ఆంగ్లం; 8-10 విరామ సంగీతం; 8-15 మధురగీతం; 8-30 టి. ఎమ్. సౌందరరాజన్; 8-45 విరామ సంగీతం; 9-00 అం. వా; 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం; 9-30 పాశ్చాత్యసంగీతం; 10-30 అం.వా, 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

రేడియో 15, 16 రేడీలలో భారత సింహళ దేశాల ఎల్లల్లో ఉన్నవారు ఈ పోటీలు జరుగుతాయి.

* * *

పాలమూరు నగర మున్సిపాలిటీ తన పరిధిలోని ప్రాంతంలో అర్బన్‌టాక్స్ వసూలు చేయడానికి నిర్ణయించింది.

పిల్లల టీకాలకూ ధనుర్వాత వ్యాధికీ సంబంధ ముందా?

మిత్రులు ముదిగల గురవయ్య (తెనాలి) మహాత్తై రాజధానీశ్వరికి (13 సం॥) 17-7-66 లేదీన టీకాలు వేశారు. పుంట్లు మామూలుగా మర్నాడు వచ్చినజ్వరానికి సుంకుమవాడాడు, పుంట్లు నయమయ్యే దశలో దోమలుబట్టుకు పోయింది. 6-10-66 లేదీన తెనాలి లోని డాక్టర్లకు మామా ధనుర్వాత మొచ్చిన దని కొన్నివందలుబుచ్చబేసినా గ్యారంటీవ్వ లేదని అన్నారు. వెంటనే గుంటూరు జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా అక్కడా ధనుర్వాతమని, టీకాలివ్వేస్తే కొంతతుందికి యిది వస్తుందని చెప్పారు. జనరల్ ఆసుపత్రికి అనుబంధంగా అమరావతి రోడ్డులో వున్న అంటువ్యాధుల ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకున్నారు.

ఇదే ఆసుపత్రిలో కోలా వెంకట్రామయ్య (చింతలపూడి, తెనాలి తాలూకా) మహాత్తై అన్నపూర్ణం(2 సం॥) షేపు మోలాసాహెబు

శ్రీ మంచాల సరసింహారావు

(నత్తెనవల్లి) మహమదు జరీముల్లా (3 సం॥) లకు టీకాలు చేయగా ధనుర్వాతమొచ్చి 27-7-66 లేదీన అడ్మిట్ అయిపున్నారు. వీరి మొదటనే వివిధ గ్రామాలకు చెందిన పసుపుపు పిల్లలు టీకాలు వేయగా ధనుర్వాతమొచ్చి ఆసుపత్రిలో చేర్చబడి మరణించారని చెప్పుచున్నారు. చిన్న వయస్సులో పిల్లలకు టీకాలు మొదలు వేయించారని డాక్టర్లు అడిగినట్లుగా చెప్పుచున్నారు. ఈ విషయం వారికి తెలియదా? టీకాలు వేయించకపోతే కేసులు పెట్టిస్తున్నారే.

ధనుర్వాతానికి మందేలేదని, తిరుగేలేదని యెంతమంది తల్లులు తమ వసికందులను పోగొట్టుకొనుచున్నారో! జనరల్ ఆస్పత్రిలో చేర్చబడినవారే మరణిస్తూవుంటే యితరత్రా విషయాలు వేరే చెప్పాలా? టీకాలు వేస్తే ధనుర్వాతాలు రావడానికి కారణాలేమిటి? అయా చోట్ల వాడే సుందులోపమా? పరికరముల ప్రభావమా? అధికారుల నిర్లక్ష్య వైఖరియా? ధనుర్వాతం అంటు వ్యాధా? మశూచి కలరాలవల్లే అది యితరులకు సోకుతుందా? ధనుర్వాతం వచ్చిన వసికందులను పూరి వెలువలవున్న అంటువ్యాధుల ఆసుపత్రిలో చేర్చుటకు కారణాలేమిటి? వెంటనే ప్రభుత్వం యీ విషయమై తగు విచారణ జరిపి అమాయక వసికందులు టీకాలద్వారా మృత్యువాతపడకుండా చూడకోరుచున్నాను.

గుంటూరు జనరల్ ఆసుపత్రికి అనుబంధంగా వున్న అంటువ్యాధుల ఆసుపత్రి గుంటూరు టౌన్‌కు 2 ఫ్ల, 6 వ ఫర్లాంగులో యున్నది. దీనికి పరిసర ప్రాంతములో పూరు లేవు. ఏదికావాలన్నాగుంటూరువెళ్ళవలసినది, అంటువ్యాధులు పూర్తిగా ప్రబలియున్న సమయంలో తప్పితే దీనియందు రోగులు తక్కువగా వుంటుంటారు. భయంకరమగు అంటువ్యాధి వస్తే ప్రాణభీతితో దగ్గర బంధువులే దరికిరారు. ధనుర్వాతం పగైతరకేసులను యిక్కడ చేర్చుతున్నారు, చేర్చిన మూడోనాటికిగాని ఆహార పానీయాదులు అనుమతివారు రోగికి యివ్వరు. రోగవిరుద్ధానికి తల్లికి మాత్రం అనుమతి యిస్తున్నారు. రోగి, రోగి సహాయకులకు మంచిదెసులు చూస్తానికి సహజంగా మరొకరుంటారు. ఉండారి. వీరు లోపలకు వెళ్లలంటే నిర్ణీత కాలములో వెళ్ళాలి. రోడ్డుమీద చింతవెట్లు తప్ప నిలబడుటకు వేరే మార్గం లేదు. రోగులు తక్కువగాయున్న సమయములో పనివారు పూరకనే వుంటారు. అంత వరకు యెవరికి యివ్వబడిలేదు. గేట్‌మాన్ వార్డుబాయ్- స్వీపరు. వాడ్లు వగైరాలంతా రోగుల బంధువులపై పనిగట్టుకొని ఉసులు పుడుమాగిస్తున్నారు. వారు అడిగిన మామూళ్ళు చెల్లిస్తే, తప్ప మానవత్వమే వారిలో కనుపించుటలేదు. ఆసుపత్రి గోడనిసను గూడా విలువనివ్వరు. ఎండలో, వానలో చింతచెట్లే శరణ్యం. సామాన్యంగా డబ్బున్నవారు యీ నరకంలో ప్రవేశించరు. ప్రతిదానికి టౌనుకు వెళ్ళలేని పరిస్థితులు కూన్యమై, చింతచెట్లే వంటశాలలు, పడకగదులుగా చేసుకుంటూ బాధయుపడేవారి దీనావస్థలు చూస్తుంటే మానవత్వమే పంట గలిసినట్లుగా తోస్తుంది, దీని తరుణోపాయం దాతలు, ప్రభుత్వంచూచి ప్రజల ఇబ్బందులు తొలగించవలసినదిగా కోరుచున్నాను.

పుట్టుకతో వచ్చే కామెర్లవ్యాధికి నివారణోపాయం

వైద్య శాస్త్రం సాధించిన విజయాలపరితంగానూ, ప్రజా సంస్కృతి చెందిన అభివృద్ధి పరితంగానూ గత 50ఏళ్ళలోనూ సోవియట్ దేశంలో శిశు మరణాల సంఖ్య తొమ్మిది వంతులు తగ్గిపోయింది.

ఆచార్య అలెగ్జాండర్ తుస్

(సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు సభ్యులు)

కొత్తగా పుట్టిన శిశువులలో ప్రతి వెయ్యి మందికి 20 మంది మాత్రమే, ఒక ఏడాది మచ్చు రాకముందే మరణిస్తున్నారు. కొన్ని ఏటాలలోనూ, రిపబ్లిక్‌లోనూ యింతా తక్కువమంది శిశువులే చనిపోతున్నారు. జనాభాగలకు లెనిన్‌గ్రాడ్ నగరంలో వాలా సంవత్సరాలుగా యీ విధ మరణాల సంఖ్య వెయ్యికి 20 కంటే ఎక్కువ వుండకుండేలేదు. వాలా మంది శిశువులు పుట్టిన మొదటి కొద్ది నెలలోనే మరణిస్తున్నారు. అందులో ప్రత్యేకించి వారాలుండి పుట్టిన శిశువు వారంలోనే మరణిస్తున్నారు. కొత్తగా పుట్టిన శిశువులు ప్రత్యేక విషయంలో వైద్య శాస్త్రం తగినంతగా అభివృద్ధి చెందకపోవడమే ఈ మరణాలకు కారణమని చెప్పవచ్చు.

ఇటీవలివరకూ, "ఆ కుటుంబ లక్షణమైన కామెర్లు" అనే వ్యాధికి గురి అయ్యే శిశువులలో 50 శాతం పుట్టిన కొద్ది రోజులకే మరణిస్తూ వచ్చారు. ఈ వ్యాధియందు కోలుకున్నవారు జీవితాంతం దుర్బలులుగానే వుంటూవస్తూన్నారు. ఇప్పుడా భయం లేదు. ఈ వ్యాధినుండి కోలుకున్న శిశువు లిప్పుడు ఆరోగ్యవంతులుగా మెసలుతున్నారు.

దీనికి కారణాన్ని ఎలా వివరిస్తాము? నూటికి 85 మంది శరీరాలలోని ఎర్ర రక్త కణాలు ఆర్.హెచ్. అంశం అనే లక్షణాన్ని కల్గివుంటాయి. ఈ లక్షణంలో "పాజిటివ్ "నెగెటివ్" అనే రెండురకాలుంటాయి. తల్లి రక్తం ఆర్.హెచ్. నెగిటివ్ లక్షణాన్ని, తండ్రిరక్తం ఆర్.హెచ్.పాజిటివ్‌లక్షణాన్ని కలిగివుంటే వారికి పుట్టేబిడ్డలకు ఆ రెండిటిలో ఏదో లక్షణం సంక్రమిస్తుంది. ఆ బిడ్డకు కనక తండ్రి లక్షణంవస్తే, రక్త నిర్మాణంలో 'ఘర్షణ' తప్పదు. అప్పుడు తల్లి రక్తం తాలూకు పదార్థాలు, బిడ్డ రక్తలోని ఎర్రరక్త కణాలను నాశనం చేస్తాయి. తత్ఫలితంగా బిడ్డకు పుట్టుకతోనే కామెర్ల వ్యాధి వస్తుంది.

శరీరంలో ఎర్ర రక్తకణాలు నాశనమైన ఫలితంగా శిశువు రక్తంలో మూడు రకాల రంగు పదార్థాలు ఏర్పడతాయి, వాటిని బిలిరూబిన్స్ అంటారు. అందులో మొదటిరకం బిలిరూబిన్ చాలా విషపూరితమైనది. ఆ విషప్రభావంకింద బిడ్డనరాలను బలహీనపరుస్తుంది. రెండవ రకం బిలిరూబిన్ అపాయకరమైనదికాదు. మళ్ళీ మూడవరకం బిలిరూబిన్ కొంత విషపూరితమైనది.

పుట్టుకతో వచ్చే యిలాంటి "సుటుంబ లక్షణ" మైన కామెర్లవ్యాధి నుండి శిశువును కాపాడటానికి మొట్టమొదట దాని రక్తంలో బిలిరూబిన్స్ ఎంతవున్నాయో తెలుసుకోవడం అవసరం. మొదటి రకం బిలిరూబిన్ కనక ఎక్కువగా వుంటే ఆ శిశువు శరీరంలోకి రక్తాన్ని ఎక్కించవలసి వుంటుంది. అలా చేస్తేనే ఆ శిశువు బ్రతుకుతుంది.

ఒక ప్రత్యేక రసాయనిక ఆమ్లం, లేక ఫేనక ద్రవ్యం ఎంజిమ్ సహాయంతో కాలిజంలోని హానికరమైన బిలిరూబిన్‌ను, నిరపాయకరమైనదానిగా మార్చవచ్చు. కొత్తగా పుట్టిన శిశువులలో, అందులో ప్రత్యేకించి నవమాసాలు నిండకుండా జన్మించిన శిశువులలో యీ ఫేనక ద్రవ్యం చురుకుగా పనిచేయదు.

తొమ్మిది నెలలు నిండకుండా పుట్టిన శిశువు రక్తంలో మొదటి రకానికి చెందిన బిలిరూబిన్ కనక 10-15 మిల్లిగ్రాములుండే ఆ శిశువు పుట్టిన రెండో రోజూనో, మూడో రోజునో చనిపోవచ్చు. రక్తం ఎక్కిస్తే బ్రతకవచ్చు.

లెనిన్‌గ్రాడ్ శిశువైద్య సంస్థలో పనిచేసే పరిశోధకులు యీ సుటుంబ లక్షణమైన కామెర్లవ్యాధికి ప్రాథమిక దశలోనే వుండే లక్షణాలేమిటో తెలుసుకొనగలరు. తలిదండ్రుల తాలూకు ఆర్. హెచ్. అంశాల మధ్యశిశువు శరీరంలో జరిగే ఘర్షణే కనక కామెర్లవ్యాధికి కారణమైతే బిడ్డపుట్టిన తొలి పసిరోజులలో కాలిజం తాలూకు ఫేనకద్రవ్యాలలో ఒకటి ఎక్కువ చురుకుగా పనిచేసి రక్తరసంపై దాని ప్రభావం ఎక్కువై ఎర్ర రక్తకణాలు క్షీణించడం మొదలు పెడతాయని వారు తెలుపుచున్నారు. ఆ విధంగా వైద్యులు నేడు యీ ప్రయోజకమైన వ్యాధిని ప్రాథమిక దశలోనే నిర్ణయించి తగిన రక్షణ చర్యలు తీసుకోగలుగుతున్నారు.

పుట్టిన కొలది నెలలోనే మరణించే శిశువులలో ఎక్కువమంది తొమ్మిదినెలలు నిండకుండా పుట్టినవారే అయివుంటున్నారు. గర్భిణీతో పున్నప్పుడు తల్లి ఇన్‌ఫ్లూయెంజా జ్వరానికి గురిఅయినా, గర్భిణీ వచ్చిన తొలి రోజులలో టాన్సిలైటిస్ వ్యాధికి గురికాగా లేక మందులను ఎక్కువగా వాడినామాత్రా గర్భంలోని పిండం మామూలుగా పెరగదు. అందుచేత గర్భిణీస్త్రీలు తమ ఆరోగ్యాన్ని గురించి చాలా జాగ్రత్త తీసుకోవాలి. డాక్టర్లు చెప్పిన మందులు మాత్రమే వాడాలి.

(సోవియట్ వార్తా సంస్థ)

ఇంజినీర్ల కోర్కెలకు విద్యార్థుల అండ

తిరువనంతపురం, అక్టోబరు 11

హెచ్చు వేతనాలకొరకు కేరళ విద్యుచ్ఛక్తి బోర్డు ఇంజినీర్లు చేస్తున్న డిమాండును బలపరుస్తూ తిరువనంతపురం ఇంజినీరింగు కళాశాల విద్యార్థులు సుమారు 500 మంది రాజభవన్ సమీపంలోని వాటర్ వర్క్సువద్ద ప్రదర్శన జరిపారు.

రాజభవన్‌కి 400 మీటర్ల దూరంలో యున్నాక, లేదు బహిరంగ సభను, ప్రదర్శనలు చెయ్యవారని నిషేధించారు.

"ఇంజినీర్లు వర్ధిల్లాలి" "ఐ.ఎ.ఎస్ అధికారుల సంఘాలు" అనే నినాదాలతో రాజభవన్‌వైపు విద్యార్థుల ప్రదర్శన వెళ్ళబోయింది. కాని పోలీసులు వాటర్‌వర్క్సువద్ద ప్రదర్శనను అడ్డుపేరారు. ప్రదర్శనలు అక్కడ బైఠాయింపు చేశారు. వారి ప్రతినిధులు మంత్రి రాజభవన్‌కి వెళ్ళి గవర్నరును ఎక్కువసమయం సమర్పించారు. విద్యార్థులు సమస్యలు పరిశీలిస్తామని గవర్నరు హామీ యిచ్చారు.

ఉద్యోగుల ప్రదర్శన

(3 వ పేజీ తరువాయి)

బంద్ నిర్వహణపరగను అఖిలపక్ష సమావేశం అక్టోబరు 7 న కెట్టిబిరిజ గ్రంథాలయంలో శ్రీ సర్దార్ రామారావు అధ్యక్షతన జరిగింది. సమ్మె రాష్ట్ర యీ సమావేశ ప్రాముఖ్యత గూర్చి మాట్లాడారు ఇండియన్ జయప్రదం చేయమని అర్థిపత్రాలతో మాడిన కన్సల్టింగ్ కమిటీకి సర్వర్వత్రమైనది. కమిటీ సభ్యులు శ్రీయుతులు చేడిక చిన గుర్రారావు (నందు క్రస్తోపరిస్థపార్టీ కన్సల్టర్) వింతపల్లి కృష్ణమూర్తి (కార్యవర్గ తాలూకా కమ్యూనిస్టు సమితి). సర్దార్ రామారావు (మార్క్సిస్టు కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గి) వి. అశీర్వాదం (రిపబ్లికన్‌పార్టీ తాలూకా కార్యవర్గి).

ఆర్. టి. సి. ల విషయమై రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రణాళిక సంఘ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 11

రోడ్డురవాణా నిర్వహణకై కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ఈ బాధ్యతలను కార్పొరేషన్లకు ఇస్తే వీటి నిర్వహణ పెరుగుతాయి, ఆంతరంగిక వనరుల సమీకరణ స్థాయి పెరుగుతుందని ప్రణాళిక సంఘం అభిప్రాయపడింది.

నాల్గవ ప్రణాళికలో రోడ్డు రవాణా విషయమై పథకాలను రూపొందించేటపుడు అనుసరించవలసిన సూత్రాలను కమిషన్ రాష్ట్రప్రభుత్వాలకు వివరిస్తూ పై సూచనలు చేసింది.

రోడ్డురవాణా పథకాలను రూపొందించే ఎప్పుడు ప్రభుత్వం నిర్వహించే రోడ్డు రవాణా సర్వీసులను ప్రయోజన సంస్థల నిర్వహించే వాటిని దృష్టిలో పెట్టుకోవాలని ప్రణాళిక సంఘం చెప్పింది.

రోడ్డు రవాణాను లాభ చిన్నపుపద్ధతిగల చేయడం సరికి రవాణా నిర్వహణను గురించి మరూ ప్రణాళిక సంఘం సూచనలుచేసింది.

కొండాపురం దౌర్జన్యం

(3 వ పేజీ తరువాయి)

భాసిం విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాల్లో, భూస్వాములు పెత్తందార్ల క్రింద ఈరోజుపరకు స్వాధీనంలో వున్న మిగులు బంజరును భూమిలేని వ్యవసాయ కార్మికులకు, పేదరైతులకు ఇంకా పంపకం చేయవలసి వుంది. సాగులోనికి తెచ్చిన మేడ ఆక్షేపణలేని వివిధ రకాల బంజరు భూముల పట్టాల సమస్య. ఇంకా స్థలాలు, దారులు, శ్మశానములు. కూలిరేట్లు, వెట్టిచాకిరి, పిచ్చిమందులు, నాయుకర్తి, అంటరానితనము. మొదలగు విషయాలపై కార్యక్రమం వేసికొనుటకు ఈనెల 14 న కొండాపురంలో కొండాపురంఫిర్కా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గి శ్రీ షేక్ భాసిం కొండాపురం నిర్మాణాని విధ గ్రామాలు పాదయాత్ర ప్రచారం, గ్రూపు మీటింగులు, వగైరాలు జరిపారు అన్ని సభలలోనూ ఆయిద్దరూ మాట్లాడారు.

జెకోస్లోవాకియాలో శిశుపోషణాలయాలు

జెకోస్లోవాక్ త్రీలలో సూటికి 44 మంది ఉద్యోగాలు చేస్తూవుండడంవల్ల షుమారు 60,000 మంది శిశువులు (మూడేళ్ల లోపు వయసు గలవారు) శిశుపోషణాలయాలలో వుంటున్నారు. కొంచెం వయసువచ్చిన బాలలు నర్సరీ పాఠశాలలకు వెళ్తారు. ఆ వయసులో బాలలు తమ తోటిపిల్లలతో ఆడుకునేందుకు స్కూలుకు వెళ్ళేందుకు యిష్టపడతారు. కుటుంబంనుండి బయట ప్రపంచంలోకి వెళ్ళి కొత్త అనుభవాన్ని పొందాలని వారు కోరుకుంటారు.

పరిశ్రమలు బాగా అభివృద్ధి చెంది కార్మికులు తక్కువగావున్న జెకోస్లావాకియావంటి దేశాలలో ఉద్యోగవాతావరణం చాలా ఎక్కువగా వుంటాయి. పిల్లలను సమర్థవంతంగా కల్పించవలసివుంటే, కార్మిక స్త్రీలు ఫ్యాక్టరీలను వదలకుండా ఉద్యోగాలు చేస్తారు. జెకోస్లావాకియాలో ఆరోగ్యమంత్రిత్వ శాఖవారు తన ఖర్చుతో అనేక శిశుపోషణాలయాలను నెలకొల్పింది. ఇవి నేటి నాగరికతలో ఒక భాగం పరిగా చెప్పాలంటే అవి నేటి నాగరికతా పరిణామాలలో ఒకటి. దానివల్ల సమాజానికి కొన్ని లాభాలు వున్నాయి నష్టాలు ఉన్నాయి.

అయితే శిశుపోషణాలయాలు పసిపిల్లలను పంపడంవల్ల వారికి లాభాలున్నాయా? ఉన్నాయి. ఉదాహరణకు డబ్బు సంపాదించవలసిన అవసరమున్న ఒక తల్లి విషయమే తీసుకోండి. అంటే ఏభవనాన్నీ, భర్తను విడాకులిచ్చిన స్త్రీ గానీ, ఇంకా చదువుకోవలసిన విద్యార్థిగాని పనిచేయ వున్నట్లయితే ఉద్యోగం చేయకోవడమెలాగు? ఇంట్లో ముసలమ్మ ఎవరైనా వుంటే పరవాలేదు. కాని లేకపోతే చాలా కష్టం.

ఎక్కువమంది పెద్ద పిల్లలున్న కుటుంబాలలో అయితే ఇలాంటి సమస్య లేకపోవచ్చు. అయితే ఒక్కొక్కసారి అలాంటి ఇళ్ళలో కంటే శిశుపోషణాలయాలలోనే పిల్లలకు సుఖంగా వుంటుంది. నేటి శిశుపోషణాలయాలలో పరిశుభ్రత, తోడు, అన్న వస్త్రాలు శిక్షణపొంది నర్సులు, ఆరోగ్య పర్యవేక్షణ మొదలైనవి వుంటాయి. పిల్లలంతా దాగా తిండితింటారు. ఆరోగ్యంగా వుంటారు, తిండి సరిగా తినకపోతే డాక్టరువుండనేవుంది.

అయితే పసిబిడ్డకు ఉపయోగపడే జీవనంవల్ల కొంత నష్టం వున్నదని అనుభవంవల్ల తెలుస్తూంది. పిల్లలెక్కువగా జబ్బు పడిపోతారు. అనారోగ్యకరమైన పని జంతువులను ప్రకృతి ఒకచోట చేర్చి పోషించడమనేది ఎక్కడా లేదు. మనిషి ఆ విధంగా చేయబడితే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది.

పసి పిల్లలు సాధారణంగా యితర అంటువ్యాధులను నిరోధించలేరు, గాని వారికి ప్రమాదకరమైన విరేచనాల వ్యాధి (డిసెంటరీ) మాత్రం సులువుగా సంక్రమిస్తుంది. అదనపిలలు దాదేక శిశువుతల్లి సంతతిలోని వ్యాధి నిరోధక శక్తిని పోగొట్టుతుంది. అంటు వ్యాధులకు సమర్థంగా శాస్త్రీయ వ్యాధులను సులభంగా ఎర అవుతుంది. వ్యాధిని నిరోధించడానికి వారి శరీరంలో తగినంత శక్తివుండదు. వాస్తవ వ్యాధి క్రిములు శక్తిమంతమై పిల్లలందరికీ వ్యాధి వ్యాపించే ప్రమాదం తెచ్చిపెడతాయి. పిల్లలకు మంచి ఆహారం, పరిశుభ్రమైనగాలి, విటమిన్లు మొదలైన మెన్నో యిచ్చి వారి వ్యాధి నిరోధక శక్తిని ఎంత ఎక్కువ చేసినప్పటికీ అలాగే జరుగుతుంది.

ఇళ్ళలోని పిల్లలకంటే కనీసం రెండురెట్లు ఎక్కువగా శిశుపోషణాలయాలలో పిల్లలు జబ్బుపడుతున్నారని ఇటీవలి దర్యాప్తులవల్ల స్పష్టమైంది. కాబట్టి ఉద్యోగంచేసే తల్లి శిశువును ఒక సంవత్సరం వయసువచ్చేవరకూ యింటివద్ద వుండడమే సబబుగా వుంటుంది. అది అవసరంకూడాను.(జెకోస్లోవాకియా)

జీతంలో 22 వారాలూ, కాలానుగుణే వారికి అదనంగా జీతం నష్టంమీద 32 వారాలు (ప్రసూతి సెలవు లభిస్తుంది.)

ఒక ఏడాది వయస్సు వస్తే బిడ్డను శిశుపోషణాలయానికి పంపవచ్చునా? నిజానికి మరొక సంవత్సరం ఇంటివద్దనే వుండడం మంచిది. ఏడాది బిడ్డ ఇతరులను చూసి భయపడుతుంది. అదనపు బిడ్డను తల్లివద్దనో ఇతర బంధువుల సమక్షంలోనో చదువుకుంటుంది. ధైర్యంగా సంతోషంగా వుంటుంది.

శిశువులను రెండేళ్ళ వయసు వస్తే కొంత నయం. అయినప్పటికీ ఎనిమిది గంటలసేపు యితర పిల్లలతో కలసి వుండడం బిడ్డ హానికర ఆరోగ్యానికి ఏమంతమంచిదికాదు. పదిమందితో పిల్లల ఏమాపులూ, కేకలు మధ్య కొన్ని గంటలసేపు వుండడంవల్ల బిడ్డ అలసిపోతుంది. నాడీ వ్యవస్థ బలహీనమవుతుంది.

ఉదయం వేగమే లేవడంకూడా, ముఖ్యంగా చలికాలంలో పిల్లలు రాత్రి ఆలస్యంగా నిద్రపోతారుగాబట్టి. అంత మంచిదికాదు. తల్లితండ్రులు వారగానే పనికి వెళ్లవలసి వచ్చినప్పుడు ఆ బిడ్డనుకూడా నిద్రలేపి శిశుపోషణాలయానికి పంపవలసి వస్తుంది. దానివల్ల బిడ్డకు చిరాకుగా వుంటుంది. శరీరం బలహీనమై అంటువ్యాధులకు సులభంగా లోనవుతుంది.

ఆ వయస్సులో బిడ్డ పట్ల ప్రత్యేకంగా ప్రేమతో శ్రద్ధతీసుకోవాలి. ఒకవ్యక్తి నిషేధించే విషయాన్ని యింకొకరు అనుమతిస్తే బిడ్డవలని అసహనాన్ని గుర్తించడం.

శిశుపోషణాలయంలో పనిచేసే ఉద్యోగులకు మనస్తత్వశాస్త్రమూ, బాలల వైద్యమూ బాగా తెలియాలి, ఓరిమి వుండాలి. వారు పిల్లలను ప్రేమించి అదరించాలి. ఇంకొక ఒక్కొక్క ఉద్యోగి అజమాయిషీలో కొద్దిమంది మాత్రమే పిల్లలుండాలి. పిల్లలలో జబ్బు అయి గుండెలకంటె ఎక్కువ కాలం శిశుపోషణాలయంలో వుంచకూడదు. అంటే తల్లి పనిగంటలు తగ్గాలన్నమాట. విద్యావిషయాలలో సంయుక్త రాయడం శిశుపోషణాలయానికి చదువుకునికి సన్నిహిత సంబంధం వుండాలి.

డా. మారియా డాంటోర్‌స్కా

ప్రశ్నలు

మంజూరు చేసినట్లు చెప్పబడే మొత్తం ఇప్పటికీ చేనేత సొసైటీలకు చేరని స్థితి

మహాశయా,

గత నాలుగు మాసములుగా చేనేత పరిశ్రమ ఎదుర్కొనుచున్న అతి దుర్భరమైన క్లిష్ట సమస్యలు, గుడ్డ విడుదల లేకపోవుట, నూలు మజూరీలు అందక పోవుట, నూలు ధరలు విపరీతంగా పెరుగుట, సంఘాల కివ్వవలసిన రిబేటు రాకపోవుట, మొదలుగాగల విషయాలను, ప్రభుత్వముగారి దృష్టికి పత్రికా ప్రకటనలద్వారాను, మెమోరాండములద్వారాను రాయధారములద్వారాను యింకా ఎన్నిమార్లు విడుదుగ విన్నవించుచూ బడినది. కాని నేటివరకు చేనేత సంఘాలకుగాని, చేనేత పారిశ్రామికులకుగాని, ఒక్క సమస్యపైనా కూడా ప్రభుత్వంనుండి సహాయము జరుగలేదు.

ఇక చేనేత పారిశ్రామికుడు, తన జీవించుటకు ఏమాత్రము పని దొరికినను చాలునని, తలచుచున్నాడు. కాని పని చూపించేవారు లేరాయె! ఒక్కొక్క చేనేత కేంద్రములో ఎందరో చేనేత పారిశ్రామికులు అకలి చావులకుసమీపంగావుండే జీవితమును కొనసాగించలేకున్నారు ఈనాడు యిటి వాస్తవిక పరిస్థితులు ఏ చేనేత కేంద్రమున కయినను స్వయం వెళ్లి పరిశీలించిన తెలియగలవు. ఇది ఇంతకూ చేనేతపారిశ్రామికుల దురదృష్టమో. ప్రభుత్వము చూపుచున్న నిర్దయయో కానరానున్నది.

ఆగస్టు 25 వ తేదీన రిబేటు 27 లక్షలున్నూ, నిల్వగుడ్డ కొనుటకు 15 లక్షల రూపాయలున్నూ, మంజూరు చేసినట్లు ప్రభుత్వం ప్రకటనలు వచ్చాయి. అంతేగాదు యీ మధ్య మరొక 5 లక్షలరూపాయల రిబేటునూ 5 లక్షల రూపాయలు నిల్వసరుకు కొనుటకునూయిచ్చి సత్వరముగా అందజేయ వలెనని ఉత్తర్వులు చేసినారు. కాని యిరువురూ యింత వరకు అందలేదు.

ఈ విధంగా దేశములో కోట్లకొలది చేనేత పారిశ్రామికులు ఆధారపడి యున్న యీ చేనేత పరిశ్రమను అణగద్రొక్కి చూచుట దేశక్షేమము కానేరదు.

ఇట్లు
రామనాథం - జగన్మోహనరావు మేనేజరు,
భట్టిప్రోలు చేనేత సహకార సంఘము

ముసుగు నివారణకై కుందేరు రైతాంగం కోర్కెలు

మహాశయా,

బాపట్ల తాలూకాలో కుందేరు అనే ముసుగు ఏరు వున్నది. ఆ ఏరు బాపట్లనుండి సరాసరి దక్షిణంగా 20 మైళ్ళు వెళ్ళి చిన గంజాముపద్దగా సముద్రములో కలియుచున్నది దానిని మధ్య జేసుకొని అటునిటు 2 వేల 5 వందల యకరాల పల్లం యున్నది. దానినే సొనలు పూర్వము దెల్లలో కృష్ణ అనకట్ట పుట్టకముందు ఎంతో కాలమునుండి వున్నవి. పది ఐదు ఎకరములకు ఒక సొన వున్నది. సొనలను ఆరోజుల్లో విపరీత శ్రమ, ధనాన్ని హెచ్చించి రైతులే స్వయంగా త్రవ్వుకున్నారు. ఆ నాటినుండి యీ నాటికి ప్రభుత్వ దొక్కసంనుండి చిల్లి గవ్వకూడా కుందేటి రైతులకు బట్టుపెట్టిందిలేదు. నీటి పారువలనాని ముసుగువచ్చినాగాని ఎల్లికాల్వలు పిల్లకాల్వలు అన్ని రైతే భరిస్తున్నారు. బహు సర్కారువారు నీటి తీర్వారో బాడినశిస్తు వందల సంవత్సరాలనుండి చెల్లిస్తూ యున్నారు. భరణంవలె యాభై ఏళ్ళ క్రితం కుందేరు మాగాణి ముంపు ఎదగడు. ఇటు దరిమిలా రొంపేరు ముసుగు సంపటానికై ఎదుళ్ళవల్లి ప్రక్కగా వెళ్లి గ్రామం వద్ద సముద్రానికి త్రవ్వుకొనిపోయారు. అంటే కుందేరును రెండుముక్కలు చేసి తీసుకపోయారు. అది అనాయతు రొంపేరు వరదవచ్చినప్పుడల్లా గ్రామగ్రామాన వున్న కుందేరు రైతులంతా రెయ్యవలసినకాలవెదుళ్ళవల్లి కేగి రొంపేరు కట్టను కాపాడుకోవలస

ఉయ్యూరులో 2000 మందితో ప్రదర్శన

అధికధరలను అరికట్టాలని డిమాండ్

పుయ్యూరు, అక్టోబరు 10

కృష్ణాజిల్లా పుయ్యూరులో అక్టోబరు 9 వ తేదీ సాయంత్రం అధిక ధరలను అరికట్టాలనీ, బియ్యం 67 పైసలకే అమ్మాలని కోరుతూ 2000 మందితో ప్రదర్శన జరిగింది. పుయ్యూరు చుట్టు ప్రాంతంలోని అనేక గ్రామాలనుంచి వ్యవసాయ కార్మికులు, రైతులు, చేతి వృత్తులవారు, యువకులు వందలాదిగా యీ ప్రదర్శనలో పాల్గొన్నారు.

సాయంత్రం 3½ గంటలకు పంచదార మిల్లు వద్దనుండి పూరేగింపు బయలుదేరి పట్టణంలోని ముఖ్య వీధుల గుండా 1½ గంటల కాలం సాగింది. వందల కొలది యెర్ర జండాలు రెప రెప లాడుతూ శోభాయమానంగా ప్రవేశించాయి. ఊరేగింపు అగ్రభాగాన పుయ్యూరు మునిసిపల్ పరిషత్ కల్చరల్ దళం ధరించిన విచిత్రవేషాలు ప్రజలను ఎంతో ఆకర్షించాయి. వివిధగ్రామాలవారు దప్పుళాయిద్యాలతో ద్యాండు చిలాలతో గ్రామాల నుండివూరేగింపుగావచ్చి ప్రదర్శనలో చేరారు. 'జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలి, బియ్యం కిలో 67 పైసలకే అమ్మాలి' రైతులకు చౌకగా ఎరువులు సప్లయి చేయాలి, అధికధరలు అరికట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదిగాలి, రూపాయి విలువ తగ్గించిన ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజీనామా చేయాలి', కమ్యూనిస్టుపార్టీకి జై, ఎర్ర జెండాకు జై, కమ్యూనిస్టుపార్టీ వర్ధిల్లాలి' అనేనినాదాలు ఊరేగింపులో మిన్నుముట్టాయి.

దారి పొడుగునా వందలాది ప్రజలు రోడ్డు కిరువైపులా చేరి పూరేగింపు చూచి ఎంతో ఆశతో పుప్పొంగిపోయారు. ఊరేగింపు బస్సు స్టాండు సెంటరు చేరేసరికి అక్కడ చేరిన వేలాది ప్రజలు అమితోత్సాహంతో స్వాగతం పలికారు.

బహిరంగ సభ

ఊరేగింపు అనంతరం బస్సు స్టాండు వద్ద తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆంజనేయశాస్త్రి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. సభకు 4000 మంది ప్రజలు అన్ని రాజకీయ అభిప్రాయాలు గలవారు హాజరైనారు. తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెనపర్తి కృష్ణమూర్తి ఊరేగింపులో పాల్గొన్నవారందరికీ అభినందనలు తెలియజేస్తూ, సభా ఉద్దేశాన్ని వివరించారు. సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసంలో ధరలు పెరిగిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఎలా తోడ్పడుతున్నాయో సవివరంగా తెలియజేశారు. కాంగ్రెస్ రాజ్యంలో 75 శాతం కుటుంబాలు చేతనంపన్న సంతా ఎలా తమ గుప్పెట్లో పెట్టుకుని, యీ కృత్రిమ సృష్టించి ధరలు పెంచుతున్నారో తెలియజేశారు.

విజయవాడలో బియ్యంధర తగ్గింపుకుగాను అక్టోబరు 1 నుండి కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు, అక్టోబరు 5 నుండి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తమ్మిన పోతరాజు మొదలగు వారు సాగించిననిరాహారదీక్షను పేర్కొంటూ ప్రభుత్వ దమనకాండను ఎదుర్కొని ప్రజలంతా నిరాహారదీక్షను బలపరుస్తూ ఐక్య వుద్యమాన్ని సాగించిన పురుషార్థాన్ని పేర్కొన్నారు.

విజయవాడ ప్రజా విజయం

విజయవాడలో ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య యేర్పడిన ఐక్యత గొప్ప ప్రజా విజయానికి దారితీసిందనీ, ఇలాంటి ఐక్యతే అన్ని స్థాయిల్లోనూ మనం నెలకొల్పుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈరోజు పుభయ కమ్యూనిస్టుపార్టీలు కలిసి ప్రజా పుయోజనాలు నిర్మించడంలో, ఎన్నికలలో పని చేయడానికి నడుం బిగించి వున్నారనీ, ఆ ప్రజాభీష్టాన్ని గుర్తించి, ఎన్ని సిద్ధాంత విభేదాలుపున్న ప్రజాకోర్కెల సాధనకు, కాంగ్రెసు గుత్తాధిపత్యాన్ని బద్దలుచేయడానికి ఐక్య కార్యాచరణకు పూనుకోవాలనీ ప్రజానీకం అందరికు సహాయపడాలనీ కోరారు.

త్వరలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ బంద్‌సుజయప్రదం చేయడానికి ప్రజలు అన్ని విధాలా సహాయం చేయాలనీ, పాల్గొనాలనీ కోరారు. శ్రీ ఆంజనేయశాస్త్రి హుజూరుమా పుయ్యూరు నియోజక వర్గంలో ఐక్య కమ్యూనిస్టులకేగాక, ప్రజాతంత్ర వాదులందరికి శత్రువుగావున్న కాంగ్రెస్ అభ్యర్థి కాకానివోడించడానికి సర్వవిధాలుగా సహాయపడాలని యిందుకుగాను యేర్పడిన ప్రజా సంఘానికు ప్రజలు తమ అండదండలు లభింపచేయాలనీ కోరారు.

అక్టోబరు ఆఖరువారంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ బంద్ పుయత్నాన్ని జయప్రదం చేయడానికి, కాంగ్రెసును ఓడించడానికి ఉభయకమ్యూనిస్టు పార్టీలు యిప్పుడనగా పనిచేయాలనీ అందుకు మాపార్టీ సర్వవిధాల కృషి చేస్తుందనీ హామీ యిచ్చారు.

జయజయ ధ్వనాలతో సభ ముగిసింది.

టి. టి. వె. రాష్ట్ర రాజకీయాల్లోకి తిరిగి వస్తారా?

మద్రాసు, అక్టోబరు 11

మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తిరిగి రాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశించవలసినదిగా, రాష్ట్రంలోని ఒక వర్గం వారు ఆయనను సవ్య కోరుతున్నారు. ఆయన తెరువరిబూర్ నియోజక వర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు పోటీ చేయాలని వారు అభిలషిస్తూ వున్నట్లు తెలుస్తున్నది.

1214 మెగావాట్ల విద్యుదుత్పత్తి

శ్రీ జె. వి. నరసింగరావు ఎన్నికల వాగ్దానం

హైదరాబాద్, అక్టోబరు 11

చతుర్థ ప్రణాళికాంతానికి అవసరాల మేరకు విద్యుత్శక్తి ఉత్పత్తి పెరుగుతుందని విద్యుచ్ఛక్తిశాఖ అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు అన్నారు. అప్పటికి 1214.3 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ప్రభుత్వ ప్రణాళికాంతానికిపనాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 63.2 మెగావాట్లు మాత్రమేననీ, అందుచేత విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో జరుగుతున్న అభివృద్ధి సంతృప్తికరంగా వుందనీ విద్యుచ్ఛక్తి శాఖాధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు నేటి ఉదయం యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పారు. చేతనవసరాలకు వినియోగపడే విధంగా ఆహారధాన్యాల ఉత్పత్తిస్థాయి నాగార్జునసాగర్ నిర్మాణాన్నికొనసాగించవలసి వస్తోందనీ, లేకపోతే విద్యుచ్ఛక్తి విషయంలో యింకా అభివృద్ధి సాధించగలిగేవారమనీ అన్నారు.

కాసరగోడ్ విద్యార్థుల సమ్మె

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయానికి నిరసనగా

కాలికట్, అక్టోబరు 11

కాసర్‌గోడ్ తాలూకా విషయమై కేరళ మైసూరు వివాదాన్ని సరిహద్దు కమిషన్‌కు నివేదించాలని కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయానికి నిరసనగా కాసర్‌గోడ్‌లోని ప్రభుత్వ కళాశాల, హైస్కూలు విద్యార్థులు నేడు సమ్మె చేశారు.

ఇక్కడికందిన వార్తలనుబట్టి విద్యార్థులు కళాశాల, హైస్కూలు గేట్లను మూసివేసి తాళం వేశారు. లోపలికి ఎవరినీ వెళ్ళనీయలేదు.

ఆ తరువాత విద్యార్థులు ఊరేగింపు బహిరంగసభ జరిపి కాంగ్రెసు కార్యవర్గ తీర్మానాన్ని ఖండించారు.

ఈపరిణామాలవల్ల ప్రస్తుతం అధికారులు ఈ విద్యాసంస్థలను నిరవధికంగా మూసివేశారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని అసంతృప్తి

ఎర్నాకులం, అక్టోబరు 10

కేరళ-మైసూర్. సరిహద్దు సమస్యకు సంబంధించి, కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయంపట్ల, నేను అసంతృప్తి చెందుతున్నాను. సంతోషించలేకపోతున్నాను" అని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శ్రీ కె. సి. అబ్రహాం నేడిక్కడ అన్నారు.

శ్రీ అబ్రహాం నేడొక ప్రకటన జారీ చేస్తూ యిలాంటి తీర్మానం చేయడానికి ఇంకా అడుగునాజనీ, సరైన సమయంకాదనీ, ప్రత్యేకంగా రానున్న ఎన్నికల దృష్ట్యా, యీ సమస్యను ప్రజల సంవలనం కలుగుతుందని అన్నారు. ఐదు మాసాలు ఆగితే యేమీ మునిగిపోయి వుండేది లేదని అన్నారు.

ఒరిస్సా మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేయాలి

గవర్నర్‌కు ప్రతిపక్షాల విజ్ఞప్తి

భువనేశ్వర్, అక్టోబరు 11

ఒరిస్సా శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్ యితర ప్రతిపక్షాల నాయకులతో కలిసి ఈ రోజు రాష్ట్రగవర్నరును ఒక నివేదిక అందజేశారు.

వారా నివేదికలో రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండు చేశారు.

లోగడ రాజీనామా యిచ్చిన 12 మంది రాష్ట్రమంత్రులు తిరిగినచ్చినామంత్రివర్గంలో స్థానం కొనసాగుతూనేవుండనీ, రాష్ట్రంలో పరిపాలన కుంటుబడుతూ వుందనీ వారు గవర్నరుకు చెప్పినట్లు తెలుస్తున్నది.

అశోక్ మెహతాకు తేలని సమస్య

న్యూఢిల్లీ, అక్టోబరు 11

వచ్చే ఎన్నికలలో ఏ పార్టీ మెజారిటీకి నియోజక వర్గంనుంచి తాను లోక్‌సభకు పోటీ చేయాలో తెల్సుకోలేని పరిస్థితిలో కేంద్ర ప్లానింగ్‌మంత్రి శ్రీ అశోక మెహతా పడిపోయినట్లు ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు వెల్లడిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వంలో కాబినెట్ హోదా మంత్రులంతా లోక్‌సభ సభ్యులై వుండాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం చేసిన నిర్ణయం దృష్ట్యా, శ్రీ అశోక్ మెహతాకు ఈ విషయ సమస్య వచ్చి పడింది.

ఆయన ఇప్పుడు రాజ్యసభ సభ్యులు.

శ్రీ అశోక్ మెహతా అభ్యర్థిత్వాన్ని ఏదైనా ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సిఫార్సు చేయవలసివుంటుందని, అప్పుడే ఆయన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలించడం సాధ్యమని కేంద్ర ఎన్నికల సభ్యులొకరు ఇటీవల ప్లానింగు మంత్రికి స్పష్టం చేశారట.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక సంధికి అమెరికా అయిష్టత

వాషింగటన్, అక్టోబరు 12

నాటో యుద్ధ కూటమిలో నితమ సహచర దేశాలతో పూర్తిగా సంప్రదించి వారి ఆమోదం పొందనిదే అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం జరగబోదని అమెరికా విదేశాంగశాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

డాన్సన్ గ్రామికోల మధ్య నిన్న జరిగిన అత్యున్నతస్థాయి చర్చల పరిణామంగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం గురించిన విషయంలో కొన్ని అపోహలు తొలగిపోయాయనీ, అయితే యింకా అనేక ప్రధానమైన సమస్యలు పరిష్కారం కావలసి వున్నదనీ ఈ ప్రకటన తెలిపింది.

గతరాత్రి గ్రోమికో - డాన్సన్‌ల మధ్య జరిగిన సమావేశం సందర్భంగా ఈ ప్రకటన చేయబడింది.

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి రాబర్ట్ మాక్లోస్కీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ చర్చల్లో సోవియట్, అమెరికాలు ప్రగతిని సాధించాయంటే అణ్వస్త్రరాజ్య హోదా మీద భాగస్వామ్యం కావాలన్న పశ్చిమ జర్మనీ కోర్కెను తాము తేగ నమ్మినట్లుగా భావించరాదని చెప్పారు. అంటే దీని అర్థం పశ్చిమ జర్మనీకి అణ్వస్త్రాల సంపాదనానికి

(మిగతా 2 వ పేజీలో)

కనీస బలప్రయోగం పేరిట విద్యార్థులపై దమనకాండ సాగించడానికే నిర్ణయం?

ఐ. జి. లతో హోమ్‌మంత్రి నందా చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12

విద్యార్థుల ఆందోళనలను అణచివేయటానికి అవసరాన్నిబట్టి సాధ్యమైనంత తక్కువమేరకు బలప్రయోగాన్ని జరపాలని నిన్న ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాల పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశం నిర్ణయించింది.

సాధారణంగా యూనివర్శిటీ ఆవరణల్లోకి పోలీసులు ప్రవేశించరాదని సమావేశంవారు లంగీకరించారు. కాని ఆవరణల్లోకి జొరబడే అవకాశాలను అస్సే పెట్టుకున్నారు.

కేంద్ర సేవాపరిశోధక డైరక్టర్ శ్రీ డి.సి. కొహ్లా. హోంమంత్రి నందాలతోపాటు ఈ సమావేశానికి యు. సి. బెంగాల్ మద్రాసు, లక్నో, ఒరిస్సా, బీహార్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, కేరళ రాష్ట్రాల పోలీస్ - ఇన్‌స్పెక్టర్ జనరల్స్ హాజరయ్యారు.

ఏమనవాంఛలాంటి దానికి విద్యార్థులు పాల్పడితే, సాధారణ పరిస్థితిని నెలకొల్పటానికి పోలీసులు యూనివర్శిటీ ఆవరణలోనికయినా వెళ్ళవచ్చునని ఈ సమావేశం అభిప్రాయపడింది.

ఇటీవలి అలజడుల్లో పాల్గొన్నవారిలో నూటికి 30 మంది మాత్రమే విద్యార్థులని వీరు భావించారు.

విద్యార్థి సమస్యలపట్ల పోలీసు అధికారులు అవలంబించవలసిన వైఖరి ఎలా వుండాలో హోంమంత్రి శ్రీ నందా ఈ సమావేశంలో వివరించారు.

విద్యార్థుల ఆందోళన విషయంలో పోలీసుల ప్రవర్తన 'అతిగా హాయారనే' అపోహను అస్కారం యిచ్చేదిగా వుండరాదని నందా చెప్పారు.

అందుకు వీలుగా ఈ సమావేశంలో కొన్ని సూత్రాలను స్థూలంగా రూపొందించాలని ఆయన కోరారు.

విద్యార్థులు ఆందోళన విషయంలో దానిని కేవలం శాంతి భద్రతల సమస్యగా చూచినా, లేక విద్యార్థుల ఇబ్బందులపట్ల రేగిన ఆందోళనగా చూచినా, - పొరపాటేనని నందా అన్నారు. ఈ రెండూ రీతులను సమస్యా పరిష్కారానికితోడ్పడవని ఆయన చెప్పారు.

విద్యార్థుల సమస్య చాలా క్లిష్టమయినదని అందులో అనేక అంశాలు యిమిడివున్నవన్న నందా అభిప్రాయంతో పోలీసు అధికారులు ఏకీభవించారు. శాంతి, భద్రతల సమస్య ఇందులో ఒకటని అన్నారు.

శాంతి, భద్రతలను భంగం కాబట్టి, ఆస్తులు, ప్రాణాలకు పోలీస్ రక్షణ కావాలని ప్రజలు భావించినప్పుడు వారికి స్వల్ప రక్షణ యివ్వడం పోలీస్‌శాఖ ధర్మమని నందా పేర్కొన్నారు.

విద్యార్థుల ఆందోళనలు ఎదుర్కొనేటప్పుడు ఎదురయ్యే కొన్ని ప్రత్యేక పరిస్థితులను గురించికూడా నందా వివరించారు.

"విద్యార్థులతో వ్యవహరించే టప్పుడు యువకులు, ఉన్నత మనస్కులయినవారితో వ్యవహరిస్తున్నామన్న సంగతిని మనం గుర్తించాలి. వారు చాలా త్వరగా ఉద్రేకపడతారని, అగ్రహావేశులపుతారన్న వాస్తవాన్ని దృష్టిలో వుంచుకోవాలి. వారిపై ఏ చర్య తీసుకున్న, సానుభూతితోను, అవగాహనతోనూ వ్యవహరించాలి" అని హోంమంత్రి అన్నారు.

విద్యార్థుల ఆందోళన విషయంలో అధికార్లు విద్యార్థులూ అధికారులతో ఎక్కువ సంబంధం పెట్టుకొని వ్యవహరించాలని సూచించారు.

విద్యార్థి నిరాహార దీక్షాపరుల పరామర్శ

గుంటూరు, అక్టోబరు 12

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, అసెంబ్లీ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, పట్టణ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుఉపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్యమునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులు శ్రీ కోటావెంకటేశ్వర్లు, పట్టణ కార్మిక నాయకులు శ్రీ జి. వి. కృష్ణారావు, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ మాదాల నారాయణస్వామి, సంగడిగుంటమునిసిపల్ నాయకులు శ్రీకుసాపల వెంకటేశ్వర్లుమున్నగు వివిధ రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు నిరాహారదీక్ష సలుపుతున్నవిద్యార్థులను పరామర్శించి వారి కోర్కెలపట్ల సానుభూతిని తెలియజేశారు.

గుంటూరు విద్యార్థులపై కేసులను ఉపసంహరించాలని కోరుతూ ముఖ్యమంత్రి ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడొక తంతి ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు, విద్యార్థులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని, ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్‌గా, ఆంధ్రప్రదేశ్‌ను మార్చవలదని, కోరుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకు ఈరోజు టెలిగ్రాములు పంపారు.

పట్టణంలోని అన్నివర్గాల ప్రజలు, విద్యార్థుల కోర్కెలపట్ల సానుభూతిని ప్రకటిస్తూ విద్యార్థులను అభినందిస్తున్నారు.

విద్యార్థి శిబిరంముందు విద్యార్థిసంఘాల్లో విద్యార్థుల ఆందోళనను విజయవంతం చేయడానికు నిధులు పోగుచేస్తున్నారు.

యాదవ్‌పూర్ యూనివర్శిటీ విద్యార్థుల నిరశనదీక్ష

కలకత్తా, అక్టోబరు 11

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ, యాదవపూర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు యెనిమిదిమంది విశ్వవిద్యాలయ ఆవరణలో గత అర్ధరాత్రినుండి 43 గంటలు నిరాహారదీక్ష ప్రారంభించారు.

మధురా, డెహ్రాడూన్, భారతదేశంలోని తదితర ప్రాంతాలలో, పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలనీ, విద్యార్థిఆశాంతికి కారణాలనుపరిశీలించడానికి సంతా సంఘంలో ప్రముఖ విద్యావేత్తను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల ఆశాంతి విషయంలో వెంటనే జోక్యం కలిగించుకోవాలని, రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు వారు ఒక లేఖ పంపారు.

సోవియట్ - పోలిష్ నాయకుల చర్చలు సమాప్తి

మాస్కో, అక్టోబరు 11

సోవియట్-పోలెండ్ నాయకులకు మధ్య గత రెండు రోజులుగా క్రెమ్లిన్ భవనంలో జరుగుతున్న చర్చలు నేడు ముగిశాయి. సోవియట్-చైనా సంబంధాలు, ఆర్థిక సమస్యల గురించి ఈ చర్చలు జరిగినట్లు భావించబడుతున్నది.

పరస్పర అవగాహన అత్యంతమైత్రీ సుహృద్భావ వాతావరణంలో ఈ చర్చలు జరిగినట్లు సమావేశ అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

క్రెమిన్ భవనంలో శనివారంనాడు జరిగే సభలో పోలెండు కమ్యూనిస్టు నాయకులు వ్లాడిస్లావ్ గోముల్కా, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ ప్రసంగిస్తారు.

మైసూరు మహారాష్ట్ర సరిహద్దు ఆందోళన

కళ్యాణ్‌లో సత్యాగ్రహం 147 మంది అరెస్టు

కళ్యాణ్, అక్టోబర్ 11

మహారాష్ట్ర శాసనసభ మాజీ ప్రతిపక్ష నాయకులు శ్రీ కె. యల్. ధులూప్ మరో 175 మంది వాలంటీర్లు నేడిక్కడ ప్రభుత్వ కార్యాలయంవద్ద సత్యాగ్రహం చేసి అరెస్టయినారు.

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదాన్ని పురస్కరించుకొని సంపూర్ణ మహారాష్ట్రసమితి ఆధ్వర్యాన వారం రోజులుగా యీ సత్యాగ్రహం జరుగుతున్నది.

"ఆసియా దేశాలలో అమెరికా జోక్యానికి స్వస్తి చెబుదాం"

ఉపరాష్ట్రపతికిస్వాగతమిస్తూకాంబోడియాప్రధానిప్రసంగం

నామసెన్, అక్టోబరు 11

ఆసియా వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఆసియా రాజ్యాలన్నీ కలిసి అంతమొందించాలని కాంబోడియా ప్రధాని నరోదమ్ కంతోల్ నేడిక్కడ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌కు విమానాశ్రయంలో స్వాగతం చెబుతూ ఉద్ఘాటించారు.

కాంబోడియాలో మూడు రోజుల పాటు పర్యటించడానికి డాక్టర్ హుస్సేన్ బాంకాక్ నుంచి ఇక్కడకు వచ్చారు.

వియత్నాంలో అమెరికా సాగిస్తున్న దయాదాక్షిణ్యరహితమైన యుద్ధాన్ని కాంబోడియా ప్రధాని కంతోల్ ప్రస్తావించి ఆసియా రాజ్యాలలో వీరికలు సృష్టించి, ఆసియా దేశాల భవిష్యత్తును అమెరికా బుగ్గిపాలు చేయజూస్తున్నదనినొక్కివక్కాణించారు.

అమెరికా ఆసియా సౌహార్దానికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టినదని, ఈ ప్రమాదాన్ని ఆసియా రాజ్యాలన్ని కలిసి ఐక్యంగా ఎదుర్కొనకపోతే ఆసియా ఖండానికి మాత్రమే కాక మొత్తం మానవజాతికే ముప్పు తప్పదని ఆయన స్పష్టం చేశారు.

ఉపరాష్ట్రపతి కాంబోడియా పర్యటనవల్ల ఉభయ దేశాల మైత్రి బలపడి, ఆసియా వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని అంతమొందించడానికి సహాయపడగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

అనంతరం ఉపరాష్ట్రపతి డా॥ హుస్సేన్ విమానాశ్రయంనుంచి ప్రభుత్వ అతిథి గృహానికి బయలుదేరి వెళ్ళారు.

రాష్ట్రయువజన సమితి సమావేశం

విజయవాడలో 23 వ తేదీన

హైదరాబాద్, అక్టోబరు 11

ఆంధ్రప్రదేశ్ యువజన సమితి సమావేశం అక్టోబరు 23వ తేదీన విజయవాడలోని కృష్ణాజిల్లా యువజన సంఘం కార్యాలయంలో జరుగుతుందని రాష్ట్రయువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు ప్రకటిస్తున్నారు.

23వ తేదీ ఉదయం 10 గంటలకే సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు సకాలంలో విజయవాడ జేరుకోవాలని కార్యదర్శి కోరుతున్నారు.

చైనాలో మార్పులపై పాక్ అంచనా

(ఐ. పి. ఎ. విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12

అక్టోబరు 1 వ తేదీన పెకింగ్‌లో జరిగిన చైనా ప్రజారిపబ్లిక్ వార్షికోత్సవాలకు హాజరైన పాకిస్తాన్ అధికార ప్రతినిధివర్గం స్వదేశానికి తిరిగివచ్చిన పిమ్మట, చైనాలో సాగుతున్న సాంస్కృతిక విప్లవంపై అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌కు ఒక రహస్య నివేదికను సమర్పించినట్లు తెలుస్తున్నది.

ఇక్కడ విశ్వసనీయమైన దౌత్యవర్గాలలో తెలియవస్తున్న దానినిబట్టి, పాక్ ప్రతినిధి వర్గ నాయకులు తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మోనెమ్‌ఖాన్ అధ్యక్షులు అయూబ్‌కు సమర్పించిన నివేదిక పాక్ పాలకవర్గాలకు నిరుత్సాహం కల్గించేదిగా వున్నది.

పెకింగ్‌లో నడుస్తున్న మార్పులు చైనా ఏకాకితనం పెంచడానికి మాత్రమే దారి తీస్తుందని, చైనా దేశం వెలుపల పరిణామాలపై చైనా ప్రభావాన్ని తగ్గింప చేయడానికిమాత్రమే ఆ మార్పులు తోడ్పడగలవని ఆ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది. దీనివల్ల పాకిస్తాన్ చైనా నుంచి అంతగా సహాయం అంది లాభంలేదని ఆ నివేదిక అంతర్యంగా చెప్పబడుతున్నది.

చైనాలో ఇప్పుడు సోవియట్ వ్యతిరేకత ప్రబలుతున్నందున, సోవియట్‌తో స్నేహ సంబంధాలను పెంచుకోజూచే ఏ దేశాన్నీ చైనా సహించకపోవచ్చునని ఆ నివేదికలో హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

ఇటు పెకింగ్‌తోనూ, అటు మాస్కోతోను సత్సంబంధాలను పెంపొందించుకొనజూస్తున్న పాకిస్తాన్‌కు ఇది చిక్కు పరిస్థితి తెచ్చిపెట్టగలదని పాక్ పాలకులు భయపడుతున్నారు.

పాకిస్తానీయులను బుజ్జగించడానికి చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ గట్టి ప్రయత్నం జరిపారని, అయినా అంత ప్రయోజనం చేకూరలేదని దౌత్యవర్గాలవారు అంటున్నారు.

"చైనాలో సాగుతున్న మహాతర సాంస్కృతిక విప్లవం ఎగుమతి సరుకుకాదు" అని మార్షల్ చెన్‌యీ పాకిస్తాన్ వార్తాసంస్థకు యిచ్చిన ప్రత్యేక ఇంటర్‌వ్యూలో వక్కాణించారు.

చైనాలోని పరిస్థితి దృష్ట్యా "ఈ సాంస్కృతిక విప్లవం" ఉత్పన్నమైనదని, ఈ 'విప్లవం' పర్యవసానంగా చైనా బలవత్తరమవుతుందనీ, బలవత్తరమైన చైనా పాకిస్తాన్‌తో బలవత్తరస్నేహాన్ని పెంపొందించగలదని ఆయన వివరించారు.

పాకిస్తాన్ రక్షణకు చైనా గట్టిగా నిలబడుతుందని మార్షల్ చెన్‌యీ ఇచ్చిన 'అభయం' అస్పష్టంగావున్నట్లు పాక్ పాలకవర్గాలు అభిప్రాయ పడుతున్నాయట.

పటుంబ నియంత్రణ పథకాల అమలు దాధ్యత కేంద్ర ప్రభుత్వమే పుచ్చుకోవాలని పార్లమెంటు సమ్యుడు శ్రీ యస్. చంద్రశేఖర్ సూచించారు.

అమెరికా సైన్యం 4 లక్షలకు పెంపు

(1 వ పేజీ తరువాయి)

రికా, దక్షిణ వియత్నాం, దక్షిణ కొరియా సైనికులు మారణకాండ కొనసాగిస్తున్నారని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

సైగాన్‌కు ఈశాన్యంగా 3 వందల మైళ్ళ దూరంలో క్విహాన్ సమీపంలో అమెరికా మొదటి సైనికుడు శనివారం కవచ దళానికి చెందిన సైనికులు నలుగు గంటలపాటు పోరాటం జరిపి 33 మంది గెరిల్లాలను చంపినట్లు 15 మందిని పట్టుకొన్నట్లు చెప్పబడుతున్నది. ఈ పోరాటంలో అమెరికా సైనికులు స్వల్పంగా నష్టపోయినట్లు వారు చెప్పుకొన్నారు.

అమెరికా యుద్ధవిమానాలు నిన్న సైతం ఉత్తరవియత్నాంపై భారీఎత్తునబాంబుదాడులు కొనసాగించి రవాణా మార్గాలపై, నూనె గిడ్డంగులపైనా విమాన విధ్వంసక కాకతీయ స్థావరాలపైనా, స్టోర్సులపైనా, హనోయ్ - హైఫాంగ్ ప్రాంతంలోని దక్షిణ కోస్తాతీరం పొడవునగల గస్తీ నావల సౌకర్యాలపై, పశ్చిమోత్తరంగాగల డీన్‌బిన్‌ఫు పరిసరాల్లోనూ బాంబులు వేశారు.

రవాణా మార్గాలపై నడుపుకు కొనిపోతున్న 32 ట్రక్కులను తాము బాంబులువేసి ధ్వంసం చేసినట్లు అమెరికన్ వైమానికులు చెప్పారు.

నిస్సైనికమండలంపట్ల అమెరికా సైనిక కాల్పులు

ఉత్తర-దక్షిణ వియత్నాంల మధ్యగల నిస్సైనిక మండలం దక్షిణ భాగంలో నిన్న అమెరికా మెరైన్ సైనికులు కాల్పులు జరిపి 11 మంది ఉత్తర వియత్నాం సైనికులను చంపివేసినట్లు వారు చెప్పారు.

అయితే తమకు మాత్రం ఈ పోరాటంలో స్వల్పంగా నష్టం జరిగిందన్నారు. ఈ పోరాటంలో తాము అనేక ఆయుధాలను సైతం పట్టుకొన్నట్లు చెప్పుకొన్నారు.

'వియత్నాంలో జోక్యానికి ఐరాసకు హక్కులేదు'

ఉత్తర వియత్నాం పునరుద్ఘాటన

సింగపూర్, అక్టోబరు 12

వియత్నాం సమస్యలో జోక్యం కలిగించుకొనడానికి ఐరాసకు హక్కులేదని ఉత్తర వియత్నాం నేడు పునరుద్ఘాటించింది.

అల్జీరియా అధికార ప్రతినిధి పదానికి ఇచ్చిన విందు సందర్భంలో ఉత్తర వియత్నామ్ ఉప ప్రధాని యుయన్‌గుయెన్ ట్రిన్ ఈ విషయం స్పష్టంచేసినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

ట్రిన్ ఇలా అన్నాడు:

"ఐరాస వియత్నాంలో జోక్యంకలిగించకూడేలా చేయడానికి ప్రస్తుత ఐరాస సర్వసభ్య సమావేశంలో అమెరికా సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు.

వియత్నాం సమస్యలో జోక్యం కలిగించకోవడానికి ఐరాసకు ఎట్టి హక్కులేదని ఉత్తర వియత్నాం లోగడ అనేకసార్లు స్పష్టం చేసింది. ఈ విషయంలో ఐరాస చేసే ఎట్టి తీర

పడిపోయిన రైలు పెట్టెల తొలగింపు

సాయంత్రం 4 గం. నుండి తిరిగి రైళ్ళ రాకపోకలు

న్యూఢిల్లీ, అక్టోబరు 11

మిరాజ్-మిషార్ స్టేషన్ల మధ్య నిన్న ప్రమాదానికి గురైన పూనా - వారణాసి ఎక్స్‌ప్రెస్సు ఇంజనును, పెట్టెలను ప్రమాద స్థలం నుండి తొలగించారు. రైళ్ళ రాకపోకలు తిరిగి సాయంత్రం నాలుగు గంటలయింది ప్రారంభమౌతాయని నేడిక్కడను అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

చెక్ యూత్ క్రీడాకారుల బృందం ఒకటి త్వరలో భారతదేశంలో పర్యటించబోతున్నది.

టెన్నీ పైలట్ స్విచ్

మరియు ఉపసాధనములు క్వాలిటీ, సర్వీసు మరియు పనితీరునకు యోగ్యమైనవి.

BOOKS & PERIODICALS

"Account Test (Andhra Pradesh) Questions / Answers & Summaries are available for Subordinate Officers Parts: I, II Executive Officers, P.W.D.& Zilla Parishad Tests. Apply - Account Test Institute, MADRAS—8.

టేబిల్ టెన్నిస్ పోటీలో ఆంధ్ర యూనివర్శిటీపై ఉస్మానియా జట్టు గెల్పు

కొలంబో, అక్టోబరు 11

ఇక్కడ పెరదనియా యూనివర్శిటీలో జరుగుతున్న టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ పోటీలో ఆంధ్రయూనివర్శిటీ జట్టు పై ఉస్మానియా యూనివర్శిటీ జట్టు గెల్చింది అఖిలభారత (దక్షిణ మండల) ఇంటర్ యూనివర్శిటీ పోటీలకు బలమయిన జట్టుగా నిరూపించుకుంది.

అయితే ఉస్మానియా యూనివర్శిటీ చాలా బలమైన జట్టునే ఎదుర్కొనవలసిఉంది. బొంబాయిజట్టు పూనాతో-/ స్కోరుతోను రెండవ రౌండులో గుజరాత్‌ను 5-1 తోను ఓడించింది.

ఈ టోర్నమెంట్లులో పురుషుల జట్లు 12 స్త్రీల జట్లు 7 పాల్గొంటున్నాయి. మైసూరు కూడా ఈ పోటీలలో పాల్గొనవలసి ఉన్నారాలేదు. అందుచే విక్రమ్ యూనివర్శిటీ పోటీలేకుండానే గెల్చింది.

అక్టోబరు 13వతేదీనఫైనల్స్‌జరుగుతాయి

నార్జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్

అలిఘడ్, అక్టోబరు 11

ఉత్తర మండలం ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ పోటీలలో పంజాబు యూనివర్శిటీ ఢిల్లీ యూనివర్శిటీని ఓడించింది.

ఇంటర్వల్‌కు 15 నిముషాలకు ముందుగా పంజాబ్ గోలు చేసింది.

పశ్చిమ గోదావరి పోలీసు ఆటల పోటీలు

ఏలూరు, అక్టోబరు 11

అక్టోబరు 9 వ తేదీనో ఇక్కడ ఆఖరయిన పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు ఆటల పోటీలలో ఏలూరు డివిజన్ పోలీసు ఛాంపియన్ షిప్ షీల్డును గెల్చుకుంది.

సాయుధ రిజర్వు పోలీసు ఆటలపోటీలలో సాయుధ రిజర్వు పోలీసు ప్లాటూన్ ఛాంపియన్ షిప్ షీల్డును గెల్చుకుంది.

మొయినుద్దౌలా గోల్డ్ కప్ క్రికెట్

హైదరాబాద్, అక్టోబరు 12

మొయినుద్దౌలా గోల్డుకప్ క్రికెట్ పోటీ రెండవ క్వార్టర్ ఫైనల్ పోటీ మొదటిరోజున నేడు దుంగార్పూర్ X! వజీర్ సుల్తాన్ కోల్ట్స్ X! పై 4 వికెట్ల నష్టానికి 433 పరుగులు చేశారు.

రెండవరోజు మధ్యాహ్నం భోజన సమయానికి వజీర్‌సుల్తాన్ కోల్ట్స్ మూడు వికెట్లకు 63 పరుగులు చేశారు.

అంతకుముందు దుంగార్పూర్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లకు 524 పరుగులు చేశారు.

జలంధర్‌లో ఈత పోటీలు

జలంధర్, అక్టోబర్ 11

జలంధర్ స్విమ్మింగ్ క్లబ్ ఆహ్వానంపై రెండు రోజులపాటు ఇక్కడ జరిగే అఖిల భారత ఈతపోటీలు నేడిక్కడ ప్రారంభమైనాయి.

ఇండియన్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అశ్వనికుమార్ పోటీలను ప్రారంభోత్సవం జరిపారు.

బెంగాల్ రైల్వేస్, యు. పి. పోలీస్, పంజాబ్ పోలీసు, ఢిల్లీ జట్లు పోటీలలో పాల్గొనడానికి వచ్చాయి.

సింహళ భారతదేశాల

న్యూఢిల్లీ, అక్టోబరు 11

అక్టోబరు, 15 నుండి 16 వరకూ, నేషనల్ స్పోర్ట్స్‌కౌన్సిల్, ఆఫ్ ఇండియా హాల్‌లో భారత సింహళ దేశాల మధ్య జరిగే అంతర్జాతీయ ఈత పోటీలు, యిక ముందు జరుగబోను ఈత పోటీలకు నాందిగా వుంటాయని, ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ నేడిక్కడ చెప్పారు.

ప్రతి సంవత్సరం యిలాటి పోటీలు యేర్పాటు చేయాలని యస్. యఫ్. బ సంకల్పించుకొన్నారని అన్నారు. రేపు ఇక్కడకు రానున్న సింహళ జట్టుతో చర్చించుతానని అయన అన్నారు.

చైనా సాంస్కృతిక విప్లవం

(2 వ పేజీ తరువాయి)

పద్ధతుల్లో పరిష్కరించుకొని, వ్యవసాయ రంగ అభివృద్ధి పైమెట్టుకు వెళ్ళాలని వారు నిర్ధారణ చేశారు.

మరికొద్ది రోజుల్లోనే 1958 ఆగస్టు నాటి కల్లా పార్టీ కేంద్ర కమిటీ ప్రజా కమ్యూన్లు స్థాపించాలనే నిర్ణయం చేసింది.

ఆగస్టు నెలలోనే, కేంద్ర కమిటి సంవత్సరం వ్యవధిలో ఉక్కు ఉత్పత్తి రెట్టింపు చేయాలనే నినాదం యిచ్చింది. 'ఉక్కు ఉద్యమం' అనేది ప్రారంభమైంది. దేశమంతటా చిన్నచిన్న ఉక్కుఫర్నీస్ వెలయింపజేశారు.

1958 సంవత్సరంలో చైనా అంతటా సర్వ రంగాల్లోనూ 'దీర్ఘ లంఘన' (పెద్ద ముందంజ) పుష్పము నినాదాలు ప్రతిధ్వనించాయి. ఈ ఉద్యమానికి సంబంధించిన ఆర్థిక విధానాల్లో నిలోటు పాట్లు గురించిన విమర్శ ఈ వ్యాసంలో అప్రస్తుతం. అది ఈ వ్యాసం పరిమితిలో సాధ్యపడేదికాదు. ఆ పుష్పము వ్యవసాయ పారిశ్రామికరంగాల్లో యెలాంటి ఫలితా లిచ్చిందనేదికూడా ప్రస్తుతాంశం కాదు. అయితే ఒక్కమాటమాత్రం చెప్పకతీరదు. ప్రజాకమ్యూన్‌ల ఉద్యమం ద్వారా వారు ఆశించిన అసాధారణ ఫలితాలుమాత్రం చేకూరలేదు.

పరిస్థితులు పరిపక్వం కాకముందే, కార్యకర్తలు ఆ కమ్యూన్‌ల ఉద్యమంలో కమ్యూనిస్టునిద్దాంతపు ఛాయల్ని పోల్చుకోజూచారు. భవిష్యత్ కమ్యూనిస్టు వ్యవస్థకు వాటిని ప్రాతిపదికలుగా భావించారు. ఆ ఉత్సాహోద్వేగంలో పని, 'పనిని బట్టి ప్రతిఫలం' అనే సాధారణ సూత్రాన్ని విస్మరించారు. ఉత్పత్తి కృషిలో భౌతికమైన ప్రోత్సాహం అవసరాన్ని వారు మరిచిపోయారు. ఈ పొరబాట్లను బారి కేంద్ర కమిటి స్వయంగా 1958 సెప్టెంబర్ తీర్మానంలో విమర్శించింది. ఈ పరిస్థితి ఉత్పత్తి రంగంలో అనేక చిక్కులకు దారితీసింది. ఉత్పత్తి కుంటు పడింది. ఈ ఉద్యమం ఆశించిన ఫలితాల్ని యివ్వలేకపోయింది.

వైఫల్యాలు

ఈ వైఫల్యాలకు, ఎదురు దెబ్బలకు మూడు సంవత్సరాలపాటు ఏరకగా సంభవించిన వర్షాభావస్థితి తోడైంది. "1959 నుండి 1962 వరకు చైనాకు తాత్కాలికమైన ఆర్థిక చిక్కులు ఎదురైనవి" అని వారి పత్రికలు రాశాయి. పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో యేర్పరచుకున్న లక్ష్యాలు నెరవేరలేదు. విదేశాల నుండి ధాన్యం దిగుమతి చేసుకోవలసి వచ్చింది. 1962 లో పూర్తికావలసిన రెండవప్రణాళికను పొడిగించవలసివచ్చింది. ఇటీవల సమావేశమైన వారి పార్టీ కేంద్ర కమిటి 11 వ విస్తృతసమావేశం యీ సంవత్సరమే మూడో ప్రణాళిక ఆరంభమైందని ప్రకటించింది. దీర్ఘలంఘన ఉద్యమానికి సంబంధించిన తమ సాధారణ పంథాలోని పొరబాట్లవల్ల ఆర్థికపరిస్థితి అనేక చిక్కులు సంభవించాయని దేశ నాయకత్వం అంగీకరించడం లేదు. "సోవియట్ రివిజనిస్టులుజరిపిన విధ్వంసకరదర్యలవల్ల, 3 సంవత్సరాలుగా సంభవించిన ప్రకృతి వైపరీత్యాలవల్ల" యిలా జరిగిందనివారు వాదిస్తున్నారు. చైనా ఆర్థికాభివృద్ధి క్రమాన్ని చాలా సన్నిహితంగా అధ్యయనంచేసిన సోదర సోషలిస్టు దేశాలు వారి యీ అభిప్రాయంతో యేకీభవించలేకపోతున్నవి.

జర్మన్ సోషలిస్టు యూనిటీపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడయిన గుంటర్ మిట్టాగ్, ఇటీవల చైనా సాంస్కృతిక విప్లవంపై, తమ పార్టీ కేంద్రకమిటికి అందజేసిన ఒక సుదీర్ఘమైననివేదికలో యీక్రింపిదంగా చెప్పారు.

"దీర్ఘ లంఘన ఉద్యమం విఫలమవడంతో దేశంలో అతి క్లిష్టమైన ఆర్థిక, రాజకీయ పరిస్థితి ఉత్పన్నమైంది. పెద్దపెట్టున సంభవించిన ప్రాకృతిక ఉత్పాతాలతో పరిస్థితి మరింత విషమించింది చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతికాభివృద్ధిలో ఎన్నో యేళ్ళు వెనుకపడిపోయింది. తమ సాధారణ పంథాను మార్చుకోకుండానే వారు తమ అంతరంగిక ఆర్థిక విధానాల్లో కొన్ని పవరణలు చేసుకోవలసి వచ్చింది.

"దేశ పరిస్థితిని ప్రమబద్ధం చేయడానికోసం పుర్వేరించిన చర్యల్లో భాగంగా, ప్రజా కమ్యూన్‌లను పునర్‌వ్యవస్థీకరించారు. ఆర్థిక వ్యవస్థలో యేర్పడిన అవక తవకలను సరిదిద్దుకొని కొంతమేరకు వుత్పత్తి రంగంలో భౌతిక ప్రోత్సాహాల పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ సర్దుబాట్లద్వారా 1963 నాటికి దేశ ఆర్థిక పరిస్థితి కొంతవరకు సుదుట పడుచుకో గలిగాం. (న్యూస్‌డాష్ లాండ్, అనువాదం, సెప్టెంబర్ 13, 1966)

(ఇంకా వుంది.)

రాజకోటలోని ఒక ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులు శిక్ష రూపంలో మోకాపిల్లలచేత అడపిల్లలు వేసుకొనే ప్రాయలు వేయిస్తున్నారు.

సుకర్నో ఉద్వాసనకు సన్నాహాలు

జకార్తా, అక్టోబరు 12

ఇండోనేషియా అధ్యక్ష పదవినుండి సుకర్నోను ఉద్వాసన చెప్పడానికి కావలసిన వాతావరణాన్నంతా సిద్ధార్తో మరియు ప్రజానీకంలో సృష్టిస్తున్నది.

గత అక్టోబరు తిరుగుబాటు అనంతరం సైనికమరియు ప్రోద్బలంతో విద్యార్థులు అనునిత్యమూ సుకర్నో వ్యతిరేక ప్రదర్శనలు, ఆయనపై ప్రచారదాడులూ కొనసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఇండోనేషియా కార్మిక కార్యాచరణ సంఘటన "కాబి"కి సంబంధించిన ఒకకోటి మంది కార్మికుల ఇండోనేషియా ప్రజా సమాలోచన సభను తక్షణం సమావేశపరచి గత పదుల రోజులుగా జరుగుతూవున్న సంఘటనలన్నింటినీ సుకర్నోనే చెప్పాలని నిన్న డిమాండ్ చేశారు. దీనివలన ఒకటవ తేదీనాటికల్లా సుకర్నో తన పైఖరిని స్పష్టం చేయకపోతే, కోటిమంది ఇండోనేషియా కార్మికులు తమ కోర్కెలను మరొక రూపంలో సాధించడానికి కార్యాచరణకు ఉపక్రమిస్తారని ఈ ప్రకటన హెచ్చరిస్తున్నది. ప్రస్తుతం సుకర్నోపై అనునిత్యముకొనసాగిస్తున్నదాడులలో ఇది ఒకటి. ఈ దఫా ఈ దాడులు అధ్యక్ష భవనం వెలుపల గల భద్రతా దళాలలో మ్రగ్గురూపంలోకాకుండా సైన్యంనలజో ప్రకారం రాజ్యాంగ పద్ధతుల్లోసాగు అయిన.

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా శ్రీపతి మూవీస్ అనే సంస్థ పేరుతో తీయుచున్న సుగంధమాల చలన చిత్రముపై సర్వహక్కులు నాకేచెందియున్నవి. నేను ఎవరినో మోసముచేసి ఎవో పారిపోయినట్లుగా ఒక పత్రిక ప్రచురించినట్లుగా నాకు తెలిసినది. అది వట్టి బూటకము. నేను సవాల్ చేయుచున్నాను. నేను ఎవరినైనా మోసముచేసి యున్నట్లయితే తగిన ఆధారాలతో నన్ను యీ దిగువ అడ్రసులో కలుసుకొనవచ్చును.

దయానంద
శ్రీపతి మూవీస్,
C/o ప్రకాష్ స్టుడియో, వడపళని
మద్రాసు – 26

13-10-66 నుండి
నవరంగ్ - విజయవాడ
(రోజూ 3 ఆటలు)
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు.
1966 లో సాటిలేని ప్రళయ చిత్రం

కిల్లాడిగూఢచారి Z55
(సినిమా స్కోప్ కలర్)
SECRET AGENT Z 55

ప్రీమియర్ ఫిల్మ్ ఎక్స్ఛేంజ్ (మద్రాసు-2) విడుదల

SUVARNA

సినిమాలంటే ఎన్నడూచూచియెరుగని వృద్ధులూ, స్త్రీలూ, కూడాసకుటుంబంగా, తీర్థయాత్రగావచ్చి, దర్శించి, మళ్లీ చూడాలనిముచ్చటపడే మహాత్తర చిత్రం.

శ్రీకృష్ణ తులాభారము

ఆంధ్ర-సెంట్రల్ విజయు

VIJAYA దర్శకత్వం: H. కామేశ్వరరావు, B.A., నిర్మాత: D. రామానాయుడు నైజా: వాణి మైసూర్: విజయ సర్క్యూట్

రచన: సముద్రాల * సంగీతం: పెండ్యాల * కెమెరా: * అన్నయ్య * కళ: రాజేంద్రకుమార్, B.A., * కూర్పు: మార్తాండ్ * నృత్యం: H.S. రెడ్డి

నేడే చూడండి!
విజయవాడ. కృష్ణమహల్
గుంటూరు. నాజ్ లిటిల్ బిగ్
(ఎయిర్‌కండిషన్డ్)
మధ్యాహ్నంతో ప్రారంభం



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాత్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-1. ప్రధాన సంపాదకులు ఏటుకూరి బలరామమూర్తి.